

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
సోమవారం 22-12-2025 పేజీలు : 20

# సింహాద్రి అప్పన్నకు బంగారు పగడాల హారం

3 లో



- సింహాద్రి అప్పన్న సన్నిధిలో జననేత జన్మదినోత్సవం వేడుకలు
- కుటుంబ సమేతంగా పాల్గొన్న చిన్న శ్రీను కుమార్తె సిరమ్మ
- 381 గ్రాముల బంగారంతో కూడిన పగడాల హారం స్వామి వారికి సమర్పణ

# ఔదార్యం చాటుకున్న సిపి



3వ పేజీలో

# భీమిలి అడ్డాగా బహిరంగ జూదం!

- రెచ్చిపోతున్న జూదగాళ్లు
- విశాఖ సంస్కృతి కి తూట్లు
- సీపీ ఆదేశాలు బేఖాతర్
- రిసార్ట్స్ వేదికగా ఆ సాంఘిక కార్యకలాపాలు
- విచ్చలవిడిగా పేకాట స్థావరాలు



2వ పేజీలో

## విశాఖలో వైసీపీ-రంగానాడు వర్గల మధ్య ఫ్లెక్సీల వార్..



2వ పేజీలో

# వైకాపా కార్పొరేటర్ల ఫిర్యాదు పై ఎట్టకేలకు స్పష్టత..!



- 80 వ వార్డు కార్పొరేటర్ పై అనర్హత వేటు..!
- ఇటీవలే ఎన్నికల అధికారికి మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్ ఫిర్యాదు
- ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నిర్ణయంతో రాజకీయ వర్గాలలో కలకలం
- వైసీపీ నుంచి పార్టీ మారిన కార్పొరేటర్ ల పై వెనక్కి తగ్గేది లేదంటున్న తైనాల విజయకుమార్
- మరోసారి కార్పొరేటర్ల కు మొదలైన టెన్షన్ టెన్షన్



(వార్త 2వ పేజీలో )

# వివాదాలకు కేరాఫ్‌గా కేజీహెచ్..!






- వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో వృద్ధురాలు మృతి అంటూ బంధువులు ఆరోపణ
- వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు
- తనకు న్యాయం చేయాలని డిమాండ్

2వ పేజీలో

# వివాదాలకు అడ్డాగా కేజీహెచ్..!!

➢ క్యాజవాల్టి వైద్యం పై అనేక విమర్శలు

➢ జిల్లా యంత్రాంగం చోద్యం

(జగదాంబ : మేజర్ న్యూస్)




కేజీహెచ్ వివాదాలకు అడ్డాగా మారిపోయింది. ప్రతి పది రోజులకు ఒకసారి ఏదో ఒక విషయంలో కేజీహెచ్ చెడ్డ పేరును మూట గట్టుకుంటుంది. అక్కడ వైద్య సిబ్బందితో పాటు పనిచేసే ఇతర సిబ్బంది కూడా నిర్లక్ష్య వైఖరి కారణంగా కేజీహెచ్ పరువు పోతుంది. ప్రభుత్వ పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో ఇక్కడ పనిచేసే సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ సిబ్బంది కారణంగా కొందరు రోగులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. తర్వాత బాధితులు గట్టిగా నిలదీసి అడిగితే తమ తప్పు ఏదీ లేదంటూ సమర్ధించుకునే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా విశాఖ కేజీహెచ్ లో మరో ఘటన చోటుచేసుకుంది. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఓ మహిళ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపణలు చేస్తున్నారు. మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులు కేజీహెచ్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకోవడం జరిగిందని ఆరోపించారు. కే జి హెచ్ వైద్య సిబ్బందిని గట్టిగా నిలదీశారు. అక్కడితో ఆగకుండా ఆ సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలంటూ విశాఖ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సువర్ణ లత (67) అనే మహిళ విశాఖ కేజీహెచ్ లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మృతి చెందారని ఆరోపించారు. ఆమె అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన తర్వాత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అదే రోజు రాత్రి 11:30 గంటలకు ఆమె పరిస్థితి విషమంగా ఉందని, కోలుకోవడానికి 50 – 50 శాతం మాత్రమే అవకాశం ఉందని వైద్యులు తెలియజేసి, ఆమెను ఐసియుకి తరలించమని సలహా ఇచ్చారని పేర్కొన్నారు. అయితే,తాము పదేపదే అభ్యర్థించినప్పటికీ, ఆసుపత్రి సిబ్బంది ఆమెను ఐసియుకి తరలించడంలో ఆలస్యం చేశారని, డిసెంబర్ 21న తెల్లవారుజామున 3:30 గంటల వరకు ఆమెను చేర్చుకోలేదని ఆరోపించారు. దురదృష్టవశాత్తు, ఈ ఆలస్యం కారణంగా తన అత్తయ్య మరణించారని ఆమె అల్లుడు చెప్పారు. పి. చంద్ర శేఖర్ (వార్డ్ బాయ్), రవి (డ్రైవర్ ), వెంకట రమణ ఇతర ఆసుపత్రి సిబ్బంది తన అత్తయ్య మరణానికి బాధ్యులు అని ఆరోపించారు. సంబంధిత ఆధారాలు, రికార్డులు, సాక్షుల వాంగ్మూలాలు తీసుకుని ఈ కేసు దర్యాప్తు చేసి, తన కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని, ఆసుపత్రి వైద్య సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# వైకాపా కార్పొరేటర్లు ఫిర్యాదు పై ఎట్టకేలకు స్పష్టత..!

**విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** వైసీపీ నుంచి కార్పొరేటర్ ఎన్నికలలో కూటమి పార్టీలో చేరిన వారిపై అనర్హత వేటు వేయాలని వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తైనాల విజయ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన దీనిపై పోరాటం కూడా ఉధృతంగా చేపట్టారు. తమ పార్టీ నుంచి గెలిచి కూటమి పార్టీలలో చేరిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 80వ వార్డు కార్పొరేటర్ నీలిమ అనర్హత పరిధిలోకి వచ్చినట్టు నిర్ధారణ అయ్యింది. ఆమె సభ్యత్వంపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. మిగిలిన సభ్యులు నేరుగా విప్ ధిక్కరణ నోటీసులు పొందనందున వైసీపీ ఫిర్యాదు రిటర్నింగ్ అధికారి తిరస్కరించినట్లు తెలుస్తోంది. దీంతో 26మంది ఫిరాయింపు కార్పొరేటర్లతో మేయర్ పీఠం కైవసం చేసుకున్న కూటమికి కోర్టు షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఈ ఏడాది ఏప్రిల్ లో రిటర్నింగ్ అధికారికి వైసీపీ ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలోనే 80వ వార్డు కార్పొరేటర్ నీలిమ అనర్హత పరిధిలోకి వచ్చినట్టు నిర్ధారణ అయ్యింది. ఆమె సభ్యత్వంపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. మిగిలిన సభ్యులు నేరుగా విప్ ధిక్కరణ నోటీసులు పొందనందున వైసీపీ ఫిర్యాదు రిటర్నింగ్ అధికారి తిరస్కరించినట్లు తెలుస్తోంది. కోర్టులో వాదనలు వాదోపవాదాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత జీవీఎంసీ చెందిన 26 మంది సభ్యుల విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్/డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నియమాలు, 2008లోని నియమం 9కి కట్టుబడి ఉండనందున, పైన 8వ సూచనలో పేర్కొన్న తైనాల విజయ కుమార్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్ తిరస్కరించబడింది. అలాగే 80 వ వార్డు కార్పొరేటర్ కే. నీలిమకు వ్యతిరేకంగా అనుమతించబడింది. దీంతో తప్పనిసరి ఆమె అనర్హత తప్పదని స్పష్టమైంది.అయితే వైసిపి నాయకులు తైనాల విజయ్ కుమార్ మాత్రం కూటమి పార్టీలో చేరిన మిగతా వైసిపి కార్పొరేటర్ ల పై తాను పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. వారందరిపై కూడా అనర్హత వేటు వేయాలని అన్నారు. అవసరమైతే పైకోర్టుకు వెళ్లి తన పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. తమ పార్టీ కార్పొరేటర్ లను కూటమి ప్రభుత్వం ప్రలోభ పెట్టి వారిని తమ వైపు తిప్పుకొని మేయర్ పీఠాన్ని, డిప్యూటీ మేయర్ పీఠాన్ని కాజేయడం జరిగిందని ఆరోపించారు. కచ్చితంగా తమకు న్యాయం జరిగి తీరుతుందని తెలిపారు. మిగతా వారిపై అర్హత వేటు వేసె వరకు తాను విశ్రమించని స్పష్టం చేశారు.

# విశాఖలో వైసీపీ-రంగానాడు వర్గల మధ్య ఫ్లెక్సీల వార్..



**విశాఖ సిటీ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖ లో ఆదివారం ఫ్లెక్సీల వార్ తో ఒక్కసారిగా రగడం మొదలయ్యింది. పోర్ట్ స్టేడియం ఎదురుగా వైసీపీకి చెందిన ఫ్లెక్సీలును రంగానాడు బృందం సభ్యులు తొలగించి అందరూ చూస్తుండగానే తగలబెట్టారు.ఈనెల 26న బీచ్ రోడ్లో లక్ష మందితో రంగనాడు బహిరంగ సభ సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రంగనాడుకు సంబంధించిన ఫ్లెక్సీలును వైసీపీ వర్గీయులు తొలగించి చించివేయడంతో తాము కుడా వైసీపీ ఫ్లెక్సీలు తొలగించామని అంటున్నారు.తమను రెచ్చగొడితే ఊరుకునేది లేదని రంగానాడు బృందం హెచ్చరించింది.దీనిపై ఇరు వర్గాలు మధ్య రగడ రాజుకోవడం తో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.దీనిపై ఫోర్త్ టౌన్ పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పల్స్ పోలియో కు విశేష స్పందన



**ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ సుందర్ నగర్, రవీంద్ర నగర్ , ఎస్ఐజి నగర్, ఇంద్రానగర్ ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 10 వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి పాల్గొని చిన్నారులకు ఆమె చేతులు మీదుగా పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి వేమల వెంకట్రావు ,ఉపాధ్యక్షులు సిహెచ్ అప్పలనాయుడు ,బిజెపి అధ్యక్షులు రమణ, జనసేన అధ్యక్షులు రాజా రమేష్ , క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, యూనిట్ ఇన్ చార్జెస్ సిహెచ్. శ్రీనివాస్ ,తాతారావు, నరేష్ కుమార్, రామచంద్ర రావు, లక్ష్మణరావు, వెంకట రామారావు, టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమిలీ అడ్డాగా బహిరంగ జూదం..!

➪ పిక్నిక్ పేరుతో పేకాటలు

➪ తాజాగా మంగమారిపేట రిసార్ట్స్ లో బహిరంగ జూదం

➪ ఎమ్మెల్యే, ఇద్దరు ప్రధాన అధికారుల కనుసన్నల్లోనే ఈ అనుమతి..?

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



విశాఖలో అసలు పోలీసు వ్యవస్థ ఉందా అనే సందేహం వస్తుంది.అసాంఘిక కార్యకలాపాలు బహిరంగంగా జరుగుతున్న పోలీసులు చూసి చూడనట్లు ఉండటంపై విమర్శలు వస్తున్నాయి.సిపి అలాగే డిసిపి నగరంలో నేరాల నియంత్రణకు కృషి చేస్తుంటే స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది మాత్రం తమ స్టేషన్ ని పరిధిలో జరిగే అసాంఘిక కార్యకలాపాల పై చర్యలు తీసుకోకుండా మీన మేషాలు లెక్కిస్తున్నారు.తమ కెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు.కొందరు ఆవతల వ్యక్తులతో లాలూచీపడి ముడుపులు తీసుకుని ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు.ప్రస్తుతం భీమిలిలో వరసగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.సివిల్ కేసులలో తల దూర్చి స్పీడ్ గా ఉంటున్న పోలీసులు ఇతర కేసులలో మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు కూడా వస్తున్నాయి.తాజాగా భీమిలి పరిధిలో బహిరంగంగా పేకాట స్థావరాలు ఏర్పాటు చేసి జూదం ఆడుతున్న వ్యక్తులపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మంగమారి పేట రిసార్ట్స్ లో పికినిక్ పేరుతో బహిరంగంగా జూదం నిర్వహిస్తూ డబ్బులకు భారీగా బెట్టింగ్!! నిర్వహిస్తున్న వారిపై ఇటువంటి చర్యలు ఉండకపోవడం విమర్శలకు తావిస్తోంది.ఒక ఎమ్మెల్యే రికమండేషన్ చేయడంతో నిఘా వ్యవస్థ నిద్రపోయి ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు జోలికి వెళ్లకుండా ఉండటం పై స్థానికులు మండిపడుతున్నారు.విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, నేరాలను అరికడుతూ, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతూ, ప్రజలకు సేవ చేయాలని పోలీసు కమిషనర్ ఇచ్చిన ఆదేశాలు భీమిలీ పోలీసులు పట్టించుకోకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.అడుగడుగునా నార్త్ సబ్ డివిజన్ పై ఆరోపణల వెల్లువెత్తుతున్నాయి. భీమిలి పరిధిలో పిక్నిక్ ల పేరుతో లక్షల్లో పేకాట జరిగినట్లు సమాచారం. భారీ ఎత్తిన పేకాట నిర్వహించినట్లు స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా పోలీసు బాస్ అధికారుల ను అడిగితే, వెంటనే పోలీసు బాస్ నమ్మే విధంగా దర్జాగా ఎదో ఒకటి సమాధానం చెప్పేసి నిజాన్ని సైతం అధికారులు అబద్ధం చేసేస్తున్నారు.అదే కమిషనరేట్ అధికారులు నమ్మేస్తున్నారు.ఇంకా వీరి ఆటలకు అడ్డు లేకుండా పోతుంది. ఇక్కడ పోలీస్ అధికారులపై అవినీతి ఆరోపణలు వస్తున్న సదరు అధికారులపై సరైన చర్యలు తీసుకోకపోవడం పట్ల కూడా విమర్శలు వచ్చి పడుతున్నాయి. ఈ సబ్ డివిజన్ పరిధిలో అత్యధికంగా పేకాట స్థావరాలపై నెలవారీ మామూళ్లు ఉన్నట్లు గట్టి ఆరోపణలు వస్తున్నాయి. మరోపక్క గో మాంసం కేసు విషయంలో ఆనందపురం పోలీసులపై అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో విశాఖ పోలీసులు చిక్కుల్లో పడవలసి వచ్చింది. ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులు చేసే పనుల వల్ల విశాఖ పోలీస్ వ్యవస్థ మొత్తానికి చెడ్డ పేరు వస్తుంది.గో మాంసం కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సీరియస్ గా స్పందించింది. తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.స్థానిక ఎమ్మెల్యే,ఇక్కడ పెద్ద స్థాయి అధికారి ఉన్నారూ.. నాకేంటి భయం అంటూ అక్కడ అధికారి బహిరంగంగా చెప్పడం కూడా ఇప్పుడు విశేషం..! ఇదిలా ఉండగా మరోపక్క భీమిలి పోలీస్ స్టేషన్ కూడా వివాదాలకు నెలవుగా మారింది.అవినీతికి అడ్డాగా కొలువై ఉంది. ఈ పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు కోసం వచ్చే ప్రజల పట్ల పోలీసు సిబ్బంది అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎక్కువగా సివిల్ కేసులలో తలదూర్చి ఇరు పార్టీల నుంచి ముడుపులు తీసుకున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. చాలామంది ప్రజలు ఈ క్రమంలో పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలంటే భయపడిపోతున్నారు. స్టేషన్ కింది స్థాయి సిబ్బంది అక్రమ వసూలు చేస్తూ స్టేషన్కు చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని అభియోగాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. నెల మామూళ్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ పిక్నిక్ సీజన్లో భీమిలి పరిధిలో చాలా చోట్ల పేకాట స్థావరాలు బహిరంగంగా ఏర్పాటు చేసి భారీ ఎత్తున పేకాట నిర్వహిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు లేవని పలువురు ధ్వజమెత్తుతున్నారు. ఇప్పటికైనా సీపీ ఈ సబ్ డివిజన్ బాగోతల పై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## క్రైమ్ ఎస్ఐగా షరీఫ్ బాధ్యతలు స్వీకరణ



**ఆనందపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్సైగా షేక్ షరీఫ్ బాధ్యతలు స్వీకరించారు. ఇతను విశాఖ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సత్యారావు విశాఖ సిసిఎస్ కు బదిలీ కాబడ్డారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ షరీఫ్ మాట్లాడుతూ నేరాలు హరి కట్టడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. స్టేషన్ పరిధిలో గల అన్ని ప్రాంతాల్లో నిఘాపెట్టి తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని చెప్పారు.

## 13 వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమం

### - కార్పొరేటర్ కెల్ల - అధ్యక్షులు ఏడువాక



**ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం యూపీహెచ్సి ఆధ్వర్యంలో సచివాలయ ఎ ఎన్ ఎం, అంగన్వాడీ టీచర్లు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, కూటమి నాయకులు సమక్షంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి బంగారు జీవితాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచి పోలియో రహిత సమాజం నిర్మించడం మనందరి బాధత్య అని పేర్కొన్నారు. పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నాయన్నారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే పోలియో నుండి సంపూర్ణ రక్షణ అవసరమని 0-5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రతిసారి రెండు చుక్కలు-పిల్లల ఆరోగ్యానికి సంపూర్ణ రక్షణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సీ డాక్టర్స్ కిరణ్ లలిత, వార్డు టీడీపి ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, తెలుగుయువత అధ్యక్షులు వడిశెల శ్రీను, రెడ్డి ఎ. ఎన్. ఎం.లు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్

### -జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

# సింహాద్రి అప్పన్న కు బంగారు పగడాల హారం..

**☛ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు ☛ ఆనందంలో వై.యస్.ఆర్.సి.పి. కార్యకర్తలు ☛ అంబరాన్ని అంటిన సంబరాలు**



(సింహాచలం : మేజర్ న్యూస్)

వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా సింహాచలం సింహాద్రి అప్పన్న సన్నిధిలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్,వైకాపా జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను ),సతీమణి మజ్జి పుష్పాంజలి,నెల్లిమర్ల నియోజకవర్గం వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు ప్రదీప్ నాయుడు ,కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ఆదివారం సింహాచలం లోని సింహాద్రి అప్పన్నను దర్శించి, పట్టువస్త్రాలు సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి 381 గ్రాముల బంగారంతో కూడిన పగడాల హారం ను కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కు సమర్పించారు. ఆలయ అధికారులు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం వేదపండితుల ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదన్నారు . ప్రస్తుత ప్రభుత్వ పాలన అస్తవ్యస్థంగా ఉందన్నారు. అందువల్ల మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని త్వరలోనే ప్రజలుకు మంచి రోజులు వస్తాయన్నారు .ఈ కార్యక్రమం లో భీమిలి నియోజకవర్గ పరిధిలో పార్టీ ఎస్ఈసి మెంబర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండల మరియు డివిజన్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు ,కార్పొరేటర్లు. జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు స్థానిక ముఖ్య నాయకులు , ప్రజా ప్రతినిధులు,వైసిపి కార్య కర్తలు,చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు,వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# ఔదార్యం చాటుకున్న సిపి

- **బాల బాలికలకు క్రికెట్ మ్యాచ్ చూసే అవకాశం**
- **పిల్లలతో ప్రత్యేకంగా ఫోటోలు** • **సిపి ఉదారతకు ప్రశంసలు** • **బాల బాలికలకు క్రికెట్ మ్యాచ్ చూసే అవకాశం** • **పిల్లలతో ప్రత్యేకంగా ఫోటోలు**
- **సిపి ఉదారతకు ప్రశంసలు**



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

60 మంది స్వచ్ఛంధ సంస్థలలో ఉంటున్న బాల బాలికలకు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రత్యక్షముగా మ్యాచ్ వీక్షించేందుకు అవకాశం కల్పించిన నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ఉత్తమ అధికారిగా ప్రశంసలు పొందుతున్న నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి అటు సామాజిక సేవ రంగంలో కూడా తనదైన ముద్రను చాటుకుంటున్నారు. సేవా కార్యక్రమాలలో ముందుంటూ సంఘ సేవకులుగా అందరిచే ప్రశంసలు పొందుతున్నారు. ఏ విషయం అయినా మానవత్వం స్పందించి సరైన చర్యలు తీసుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. ఈ క్రమంలోనే నగరంలో గల పలు స్వచ్ఛంధ సంస్థలలో ఉన్న ఉన్న బాల బాలికలకు నగరంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించారు. నగర వ్యాప్తంగా పలు స్వచ్ఛంధ సంస్థలలో ఉంటున్న 65 మంది బాలబాలికలకు క్రికెట్ మ్యాచ్ పాస్ లు ఏర్పాటు చేశారు. పోలీసు కమిషనర్ బాలబాలికలను స్టేడియంలో కలిసికాసేపు ముచ్చటించారు. ఇటువంటి అరుదైన అవకాశం కల్పించిన సిపికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, సిపితో ప్రత్యేకంగా ఆ పిల్లలు ఫోటోలు తీసుకోవడం చూసిన క్రికెట్ అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఇదివరకు నిర్వహించిన క్రికెట్ మ్యాచ్లలో కూడా బాలబాలికులకు మ్యాచ్ చూసే అవకాశం సిపి కల్పించడం జరిగింది. ఒక పోలీసు అధికారిగా ఒకపక్క సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ మరోపక్క సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ విశాఖ ప్రజలకు చాలా దగ్గరయ్యారు.

# 13 వ వార్డు లో జగన్ జన్మదిన వేడుకలు

### - వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట ఆధ్వర్యంలో....



**ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,13వ వార్డులో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరై వేడుకలకు శోభను చేకూర్చారు. 30 మంది స్త్రీలకు శ్రీమంతం, వార్డులో ఉన్న పాస్టర్స్, అర్చకలకు దుస్తులు, వృద్ధులకు చీరలు బియ్యం ఫ్రూట్స్ పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు పరిశీలకు శ్రీనివాస్ పాత్ర ,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గడ్డిపాటి విక్టర్ , రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి వానపల్లి ఈశ్వర్ రావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యాలు సాగరిక, రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి వన్ వరలక్ష్మి, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ కార్యదర్శి విమల, నియోజవర్గ మహిళా కార్యదర్శి అప్పలకొండ, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు బేతాదుర్గ , విశాఖ తూర్పు డాక్టర్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ నాయుడు, వార్డు మహిళా అధ్యక్షురాలు బేగం, ప్రసంగి వాసు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంఖ్యలో పాల్గొన్నారు.




## భోగాపురం యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



భోగాపురం, డిసెంబర్ 22: మేజర్ న్యూస్ : భోగాపురం మండల (యు.టీ.ఎఫ్) ఐక్య ఉపాధ్యాయ సంఘము నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షులుగా పడాల చంద్రశేఖర్, అధ్యక్షులుగా ఆళ్ల.వైకుంఠరావు, ప్రధాన కార్యదర్శిగా పి.నాగేశ్వరావు, కోశాధికారిగా పి.ప్రకాష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పి రామసూర్యారావు, పరిశీలకులుగా కె.ప్రసాదరావు, ముఖ్య అధితులుగా జి. శ్రీనివాసరావు, కె. విజయగౌరీ సుమారు 70 మంది మండల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

### – జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, డిసెంబరు 21 మేజర్ న్యూస్ :** ఐదేళ్ల ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. స్థానిక కంటోన్మెంటు మున్సిపల్ పార్కులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం ఆయన లాంఛనంగా ప్రారంభించి, పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు సుమారు 2 లక్షల మంది పిల్లలకోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికోసం జిల్లా వ్యాప్తంగా 1172 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు పోలింగ్ కేంద్రాల్లో చుక్కలను వేయడంతోపాటు, 22 నుంచి 23 వరకు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని చెప్పారు. దీనికోసం 5000 మంది ఆరోగ్య కార్యకర్తలను గుర్తించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే 24వ తేదీన కూడా పట్టణ ప్రాంతాల్లో పోలియో చుక్కలను వేస్తారని తెలిపారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, మురికివాడలు, హైరిస్క్ ప్రాంతాలు, సంచార జాతుల పిల్లలకు పోలియో చుక్కలు వేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. పోలియో చుక్కలు వేసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. అందువల్ల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పల్లి నల్లనయ్య, డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ జీవనరాణి, అడిషనల్ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ కె.రాణి, డిఐఓ డాక్టర్ అచ్యుతకుమారి, డిఎన్ఎంఓ డాక్టర్ అర్చనాదేవి, ఏరియా డాక్టర్ అశోక్‌కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 23న అనాథ బాలికలకు సైకిళ్ల పంపిణీ



**రామభద్రపురం, డిసెంబరు 21 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల ఆవరణలో ఈ నెల 23వ తేదీన అనాథ బాలికలకు సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని వికే. ఫ్యామిలీ ఫౌం డేషన్ ప్రతినిధి కొల్లి ఈశ్వరరావు తెలిపారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న మెరిట్ విద్యార్థులకు ఈ సైకిళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. బాలికలు విద్యాభ్యాసానికి దూరం కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని వికే ఫ్యామిలీ ఫౌండేషన్ చేస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు 850మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీతోపాటు 150 మందికి స్కాలర్షిప్పు కూడా అందించామని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులులేని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్

### – మండలాల్లోనూ పిజిఆర్ఎస్ – మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, డిసెంబర్ 21: మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం – పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటపుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

**మండలాల్లోనూ పిజిఆర్ఎస్ :** మండలాలు, మున్సిపాలిటీల్లో కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందనీ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# చిన్నారుల ఆరోగ్యమే దేశ సంపద

### చుక్కల మందు కార్యక్రమానికి ఏ ఒక్కరూ దూరం కాకూడదు

### పీహెచ్‌సీలో లాంఛనంగా లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి



**పూసపాటిరేగ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** చిన్నారుల ఆరోగ్యమే దేశానికి సంపదని, చుక్కల మందు కార్యక్రమాన్ని చిన్నారులకు వేసే విధంగా బాధ్యత తీసుకోవలసిన అవసరం ఆరోగ్య శాఖ అధికారులపై ఉందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండల కేంద్రమైన పూసపాటి రేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చుక్కల మందు కార్యక్రమాన్ని జనసేన నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి ఆదివారం లాడ్జినంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్క చిన్నారులు పోలియో బారిన పడకుండా పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం చిన్నారులకు పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తోందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ సవాల్గా తీసుకొని ప్రతి ఇంటికి వెళ్లి చుక్కల మందు కార్యక్రమాన్ని శత శాతం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆరోగ్య సిబ్బంది అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రమీల రాణి, కృష్ణ చైతన్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన పొగమంచు

### డివైడర్‌ను ఢీకొని వ్యక్తికి గాయాలు – చికిత్స పొందుతూ మృతి



మెంటాడ, డిసెంబరు 21 (మేజర్ న్యూస్) : మండల కేంద్రం మెంటాడ కు చెందిన బండారి స్వామినాయుడు (35)అనే వ్యక్తి రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి మూడు రోజుల పాటు మ ృత్యువుతో పోరాడి ఆదివారం మ ృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న స్వామినాయుడు బొర్రా గుహలు వద్ద జరుగుతున్న పనుల నిమిత్తం వెళ్లివస్తుంటాడు. ఇందులో భాగంగా ఈనెల 17న (బుధవారం రాత్రి) బొడ్డవరకు చేరుకునేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బొండపల్లి మండలం గొల్లుపాలెం వద్ద దట్టమైన పొగమంచు కారణంగా డివైడర్ మలుపును గుర్తించలేక నేరుగా డివైడర్ ను ఢీకొని పడిపోయాడు.కాలు విరిగి తీవ్ర గాయాలతో ఆసమయంలో ఎవరి రాకపోకలు లేకపోవడంతో పడిన చోటనే రాత్రంతా ఎముకలు కొరికే చలిలో నరకయాతన అనుభవించాడు. 18 ఉదయం(గురువారం) జాతీయ రహదారి సిబ్బంది చావుబతుకుల మధ్య ఉన్న స్వామినాయుడును గుర్తించి బొండపల్లి పోలీసులకు సమాచారమిచ్చారు. ఈనేపథ్యంలో స్వామినాయుడు ను విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా అక్కడ మూడ్రోజులపాటు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ ఆదివారం కన్నుమూశాడు. మ ృతుడు స్వామినాయుడు కు భార్య గౌరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతితో ఆ కుటుంబం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బొండపల్లి ఎస్ ఐ మహేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జననేతకు నీరాజనం.. జిల్లాలో మిన్నంటిన 'జగనన్న' జన్మదిన వేడుకలు

- ప్రజల మనసులు గెలిచిన నాయకుడు వైఎస్ జగన్: ధర్మాన క్రిష్ణదాస్
- శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలిలో ఘనంగా సంబరాలు
- సేవా కార్యక్రమాలతో హోరెత్తిన జిల్లా.. భారీగా రక్తదానం





**శ్రీకాకుళం/నరసన్నపేట/టెక్కలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** జనహ దయ విజేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని తమ ప్రియతమ నాయకుడిపై ఉన్న అపారమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు జిల్లాను చైతన్య పరిచాయి. నిజాయితీకి నిలువుటద్దం జగనన్న పాలన శ్రీకాకుళం జిల్లాలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన క్రిష్ణదాస్ మాట్లాడుతూ. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనసులు గెలుచుకున్న నిజమైన జననాయకుడని కొనియాడారు. ఆయన పాలనలో చూపిన నిజాయితీ, నిబద్ధత, పేదల పట్ల అంకితభావం రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేనివని పేర్కొన్నారు. శ్రీకాకుళంలో ఆధ్యాత్మికం.. సేవా పథం శ్రీకాకుళం నగరంలో క ృష?దాస్ పర్యటన సందడిగా సాగింది రామ్ లక్ష్మణ్ జంక్షన్ వద్ద శ్రీ శ్రీ శ్రీ దుర్గామహాలక్ష్మి అమ్మ వారి దేవాలయంలోశ్రీ బగళాముఖి హోమం దైవజ్ఞ తెన్నేటి నర్సింగరావు సుపుత్రులు, వేదపండితులు తెన్నేటి సునీల్ శర్మ పండిత బృందం ఆధ్వర్యంలో హోమం వైభవంగా జరిగింది. జగన్‌మోహన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రత్యేక యజ్ఞం నిర్వహించారు. అలాగే సర్వమత ప్రార్థనలు కూడా జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల చేశారు. పేదలకు దుప్పట్ల పంపిణీ చేయడంతో పాటు, 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల కోసం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నరసన్నపేటలో రక్తదాన ప్రవాహం నరసన్నపేట నియోజకవర్గంలో పర్యటించిన క్రిష్ణదాస్ , తన తనయుడు ధర్మాన క్రిష్ణ చైతన్యతో కలిసి పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రెడ్ క్రాస్, మోక్ష బ్లడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో సుమారు 150 యూనిట్ల రక్తాన్ని కార్యకర్తలు సేకరించారు, పేదలకు దుప్పట్లు పంపిణి చేసారు, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అంతకుముందు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేశారు. టెక్కలిలో వెల్లువెత్తిన అభిమానం: టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో క్రిష్ణదాస్ పాల్గొన్నారు. ఇక్కడ ఏకంగా 300 మందికి పైగా రక్తదానం చేయడం విశేషం. అభిమానులు, పార్టీ శ్రేణుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన జనంతో టెక్కలి పురవీధులు జగన్ నామస్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమం లో యువ నాయకులు ధర్మాన రామమనోహర్ నాయుడు, ఎంపీపీలు, జడ్పీటీసీ లు జిల్లా, నియోజకవర్గ, మండలాల అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# మా గ్రామాలను పంచాయతీగా ఏర్పాటు చేయండి..



**నరసన్నపేట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి క్యాంప్ కార్యాలయం మబగాంలో ఎర్రన్నపేట సంతలబయలు గ్రామాల ప్రజలు ఆదివారం కలిసి వినతిపత్రం అందించారు. జలుమూరు మండలం తల తరియా లింగాలపాడు పంచాయితీ అనుబంధ గ్రామాలు ఎర్రన్నపేట, సంతాలబయలు గ్రామాలను ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కి ఇరు గ్రామాల ప్రజలు ఆదివారం సాయంత్రం వినతి పత్రం అందించారు. గ్రామస్తుల విజ్ఞప్తిని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అధికారులను సంప్రదించి పంచాయతీ ఏర్పాటుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలియజేశారు. నీటి సంఘం అధ్యక్షుడు బలగ మూర్తి,యూత్ ప్రెసిడెంట్ గుంట చంటిబాబు, యుగంధర్, భాస్కర్, వార్డు మెంబెర్ బుడుమూరు అన్నంనాయుడు, రావడ రామారావు,యూత్ సభ్యులు, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు...

- మండలంలో 97 శాతం పల్స్ పోలియో



**కోటబొమ్మాళి, డిసెంబర్ 21 మేజర్‌న్యూస్:** మండలంలోని ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగింది. దీనిలో భాగంగా సుమారు 97 శాతం పల్స్ పోలియో వేయడం జరిగిందని ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తెలిపారు. పోలియో రహిత సమాజమే ధ్యేయంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ అన్నారు. ఆయన తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. అలాగే నిమ్మాడలో ఎంపీటీసీ లలిత కుమారి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిధిలో 4297 మందికి పోలియో చుక్కలు వేయాలన్నది లక్ష్యం కాగా, నిమ్మాడ పరిధిలో 1597 మందికి, తిలారు పరిధిలో 969 మందికి, కొత్తపల్లి పరిధిలో 1585 మంది చిన్నారులకు, మండలం మొత్తంగా 4151 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు. వైద్యాధికారులు సురేష్ కుమార్, నితీష్ కుమార్, మనీషా, అమృత, వరుణ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సేవలందించారు.




# పోలియో రహిత సమాజం నిర్మించేందుకు కృషి

: బగ్గు రమణమూర్తి



**పోలాకి, డిసెంబరు 21, మేజర్‌న్యూస్:** ఆదివారం నాడు పోలాకి మండలం, మబగాం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు ఎమ్మెల్యే పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లలోపు బాలబాలికలకు పోలియో చుక్కల తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పిల్లలు పోలియో బారిన పడకుండా ముందుగానే పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. భారతదేశాన్ని పోలియోరహితంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించగలుగుతామని, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే ఈ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాన సంచ కాల్చివేత యువకుల కేరింతల నడుమ జగనన్న పుట్టినరోజు



**పాతపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** వైసీపీ అధినేత ప్రియతమ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమం బాన సంచ కాల్చివేత యువకుల కేరింతల నడుమ ఘనంగా సాగింది జగనన్న పుట్టినరోజు సందర్భంగా ఆదివారము పాతపట్నం మెయిన్ రోడ్ అంతరాభ జంక్షన్ వద్ద వైసిపి మండల పార్టీ అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్ నేతృత్వంలో బాణసంచా కాల్చి వేస్తూ జగనన్న పుట్టినరోజు కేకులు కత్తిరించి జై జై జగనన్న అంటూ రెడ్డి శాంతి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ యువకులు కార్యకర్తలు కేకు ను పంచుకుంటూ పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు ముందుగా ఉదయం ప్రియతమ నాయకురాలు శ్రీమతి రెడ్డి శాంతి సారథ్యంలో పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి గుడి వద్ద జగనన్న పుట్టినరోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో జగనన్న ఆయురారోగ్యాలు తో ఉండాలంటూ 108 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారి వద్ద పూజలు జరిపారు జై జగనన్న అంటూ నినాదాలు చేశారు అనంతరం జగనన్న పుట్టినరోజు భారీ కేకులు కత్తిరించి అందరికీ పంచిపెట్టారు అనంతరం మధ్యాహ్నం భోజన కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గారి చేతుల మీదుగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఎం శ్యామసుందర్రావు మరియు మెలియాపుట్టి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు యు బాలరాజు మాస్టర్ హిరమండలం మండలం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అందవరపు సురేష్ బాబు కొత్తూరు మండలం పిఎసి ఎస్ మాజీ అధ్యక్షులు కే సూర్యనారాయణ వైసీపీ నాయకులు ఏలుగుతల సూర్యం, ఎరుకోలా వెంకటరమణ, గోకవలస రాము, పణుకు మోహనరావు , పడ్డ నేతాజీ మజ్జి వరదరాజు ,పెద్దింటి సుందర్ రావు మజ్జి తిరుపతిరావు, చింతాడ త్రినాథ రావు, తమ్మిరెడ్డి వంశీ పిన్నింటి పాల్గొనరావు, ఎన్ని శిరీష్, పైల కిరణ్ కుమార్ తో పాటు ఐదు మండలాల నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేసిన గంటా



**సాగర్ నగర్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 8 వ వార్డులోని సాగర్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పల్స్ పోలియో శిబిరంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని, 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి దేశంలో పోలియో జాడ లేనప్పటికీ.. ప్రతీ ఏడాది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారానే ఆ వ్యాధి ఆనవాళు లేకుండా చేయగలమని పేర్కొన్నారు. బిడ్డలకు పోలియో చుక్కలు వేయించడంలో తల్లిదండ్రులది కీలక పాత్రని తెలిపారు. నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, చెట్టిపల్లి గోపీ, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, ఎ.రాంబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. **దసపల్లా పార్క్ అభివృద్ధికి ఆదేశం..** వార్డులో తుప్పలతో నిండిపోయిన దసపల్లా లే అవుట్ పార్క్ లో తక్షణమే జంగిల్ క్లియరెన్స్ చేయాలని గంటా ఆదేశించారు. చుట్టూ అపార్ట్మెంట్లు ఉన్న ఈ ప్రాంతంలో పార్క్ అభివృద్ధికి కాలనీ అసోసియేషన్ ముందుకు రావాలని కోరారు. చుట్టుపక్కల పిల్లలు, పెద్దలు వినియోగానికి వీలుగా పార్క్ లో ఆట వస్తువులు.. వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. జోన్ 2 పరిధిలోని మెజారిటీ పార్క్ లు ఇదే స్థితిలో ఉన్నాయని స్థానిక నాయకులు ఫిర్యాదు చేయగా.. మొత్తం పార్క్ లు, వాటి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని అధికారులకు చెప్పారు. అలాగే పార్క్ లోపల నుంచి పారుతున్న మురుగునీరు సమస్య పరిష్కారానికి డ్రెయిన్ ప్రతిపాదించాలన్నారు.

# ధ్యానం అనే ప్రయాణం: విశాఖలో ప్రపంచ ధ్యాన దినోత్సవం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ప్రయాణాన్ని ఒక ధ్యాన సాధనగా పేర్కొంటూ ఆలోచనలు పంచుకున్నారు లిస్బన్ (పోర్చుగల్)కు చెందిన ప్రపంచ యాత్రికుడు రుయ్ డ్యూర్టే. ఇప్పటివరకు 110కు పైగా దేశాలు సందర్శించిన ఆయన, గత నాలుగేళ్లకు పైగా నిరంతరంగా ప్రయాణం చేస్తూ ప్రపంచాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఈ క్యూ 4 పీస్ వరల్డ్‌వైడ్ ఐ ఎన్ సి., యూ ఎస్ ఏ యొక్క వైస్–ప్రెసిడెంట్ డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్ తన ఆధ్యాత్మికత మరియు ధ్యానంపై రచించిన గ్రంథాన్ని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో సంగీతం మరియు ధ్యానం అంశంపై పని చేస్తున్న ప్రఖ్యాత కర్ణాటక గాయని వంకాయల శ్రుతి సారణి పాల్గొన్నారు. యూరోప్, భారత్, ఆఫ్రికా వంటి ప్రాంతాల్లో చేసిన దీర్ఘకాల ప్రయాణ అనుభవాలను పంచుకున్న రుయ్ డ్యూర్టే, నిరంతర ప్రయాణం, సరళ జీవనం, స్థానిక సంస్కృతులతో మమేకం కావడం వల్ల మానసిక అవగాహన మరియు అంతర్గత క్రమశిక్షణ పెరుగుతాయని తెలిపారు.

# అయినాడ అగ్ని బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వైసీపీ నాయకులు



**పద్మనాభం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం అయినాడ గ్రామంలో అగ్నికి ఆహుతైన ఇల్లు తాలూకా మూడు నిరుపేద కుటుంబాలు కు శనివారం మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,పక్కా ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయ సహకారాలను అందేలా చూస్తామని, ఎటువంటి నిరుత్సాహ పడవద్దని అగ్ని ప్రమాద బాధితుల కుటుంబాల సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఎంపిపి కంటుబోతు రాంబాబు, అయినాడ గ్రామ సర్పంచ్ మామిడి శివరామకృష్ణ , ఎంపీటీసీ కోరాడ రామేశ్వరరావు, గ్రామ వైసిపి అధ్యక్షులు కోరాడ రమేష్, చందక రమణ,టి అప్పలనాయుడు,గొడ్డు ఆంజనేయులు, టి సునీత, అమజూరి అప్పారావు, తాలాడ పద్దు, వివిధ పంచాయతీల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తగరపువలస, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఈరోజు జగన్ మోహన్ రెడ్డి గారు పుట్టినరోజు సందర్భంగా భీమిలి నియోజకవర్గం కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను గారు ఆదేశాలు మేరకు భీమిలి నియోజకవర్గం జివిఎంసి 2వ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో దగ్గర తగరపువలస లో ఉన్న ఎన్టీఆర్ పార్క్ లో పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు...మళ్ళీ 2029 లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు.నాయకులు అక్కర మాని మంగరాజు, జీరు వెంకటరెడ్డి,బింగి హరి కిరణ్ రెడ్డి, డబ్బీరు ప్రశాంతి,చిప్పాడ వెంకటేష్,,పుట్టినరోజు సందర్భంగా 200.మందికి దుప్పట్లు,చీరలు వృద్ధులకు, మహిళలకు పంచారు.ప్రతి వార్డు ప్రెసిడెంట్ నాయకులు చేతులు మీదుగా దుప్పట్లు, చీరలు మహిళలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తేడ్లపు అప్పలరాజు,చిల్ల సూర్య నారాయణ,పీతల వెంకట అప్పారావు,సీరపు శ్రీరాములు, జీరు వేణు గోపాల్ రెడ్డి, నమ్మి లక్ష్మణ్ రావు,నీలాత రాము,నమ్మి సత్తిబాబు,చెట్ల ఎల్లయ్య రెడ్డి,ఉప్పాడ అప్పలరెడ్డి,చెట్ల శ్రీను,కంచు బోయిన నర్సమ్మ,చెట్ల నర్సి,కొయ్య వెంకటలక్ష్మి,ఇంజె వరలక్ష్మి,ఎరుసు అప్పారావు,చిల్ల సురినరసయ్య రెడ్డి,రౌతు రాము,ఎరుసు అప్పలరాము,కొల్లి రెడ్డి,ఉప్పాడ ప్రసాద్,కొండపు శ్రీను,అప్పలరాజు తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు.

## పోలియో నుండి చిన్నారులు కాపాడుదాం

**– పరిశ్రమల బోర్డ్ డైరెక్టర్ ముగడ రాజారావు**



**ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11 వవార్డు బాలాజీ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ ముగడ రాజారావు ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.డైరెక్టర్ మాట్లాడుతూ 0–5 సం:రలు పిల్లలకి తల్లితండ్రులు పోలియో చుక్కలు వేయించి పోలియో నిర్మూలన దేశంగా భారతదేశం ను ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్ డాక్టర్ . కిరణ్ లలిత దేవి, బిజెపి నాయకులు మదుపాడ సన్యాసిరావు , టిడిపి నాయకులు ఎస్ కె. కలిశా, రంగాల మంగరాజు, సింహాద్రి శేఖర్,కొల్లి ఎర్రాజీరావు, ఎస్.కె. బాబా, కర్రి రమేష్, ముగడ హరీష్ యు పి హెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో.....**



**ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,12వ వార్డు తోటగరువు ఎర్నిదుర్గమాంబ కళా వేదిక వద్ద మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా 12 వ వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ అధ్వర్యం లో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి,వృద్ధులకు, వికలాంగులు కి రైస్ రైస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, వార్డు కార్పొరేటర్ అక్క రమాని రోహిణి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు అల్లంపల్లి రాజాబాబు ,సత్తి మందారెడ్డి ,జిల్లా స్థాయి నాయకులు జ్యోతి ప్రకాష్,గుజ్జారి మురళి,సీనియర్ నాయకులు కొల్లి అప్పారావు,ముద్దాడ పాపారావు,వార్డు అనుబంధ సంస్థ అధ్యక్షులు సుజాత, వెంకటప్పరావు, సూర్యారావు, బందం శ్రీను, బుజ్జి, బొట్ట కనకరాజు, వినోద్,మోహన్, అచ్చిబాబు, వరహాలు, జేమ్స్,కిషోర్ రెడ్డి,వినోద్,తదితర వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం



**పద్మనాభం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక ఎంపిపి కంటుబోతు రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా అందరము కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి ఒక్కరికి రెండు చుక్కలు పోలియో మందు వేయించాలని తద్వారా పిల్లలకు పోలియో వచ్చే అవకాశం ఉండదని ఆయన అన్నారు. పోలియో రహిత సమాజం వల్ల దేశ అభివృద్ధి దేశ ప్రగతి ఉన్నత స్థాయిలోకి వెళుతుందని, ప్రతి ఒక్కరు కూడా పోలియోపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి కుటుంబంలో ఉన్న ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాలాడ పద్దు, వైద్య సిబ్బంది, తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడానికి వచ్చిన తల్లులు, తదితరులు పాల్గొన్నారు.




# నిండు జీవితానికి రెండు చుక్కలు చాలు జీవితాంతం రక్షణ

**– చంటి బిడ్డలకు పోలియో చుక్కల మందు వేసిన : స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** భవిష్యత్ తరాల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సీపట్నం ఎన్టీఆర్ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్పీకర్ ప్రారంభించగా స్పీకర్ సతీమణి, కౌన్సిలర్ పద్మావతి చిన్నారులకు స్వయంగా చుక్కలు వేశారు. ఈ సందరరేగా స్పీకర్ గారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 28,467 మంది (5 ఏళ్ల లోపు) చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యమని తెలిపారు. పోలియో చుక్కలు వందశాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు. పనులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా, "రెండు చుక్కలు – జీవితాంతం రక్షణ" అని గుర్తించి, దగ్గర్లోని కేంద్రాలకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అనకాపల్లి భద్రతలో సరికొత్త మైలురాయి

**– అత్యాధునిక సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ సీ.ఎం.రమేష్ – నేరాల నియంత్రణ, మహిళల భద్రత లక్ష్యంగా 80 కెమెరాలతో నిఘా వ్యవస్థ – ఎంపీ నిధులతో నిఘా నేత్రం – పోలీసు శాఖకు మహీంద్రా స్కార్పియో వాహనం పంపిణీ**





**అనకాపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పట్టణంలో నేరాల అదుపు, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రతే ధ్యేయంగా పోలీస్ శాఖ చేపట్టిన ఆధునీకరణ పనుల్లో మరో కీలక అడుగు పడింది. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం.రమేష్ ఆదివారం అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎం.పీ లాడ్స్ నిధులతో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. పట్టణంలోని కీలక ప్రాంతాల్లో అమర్చిన 80 సీసీ కెమెరాలను ఈ కంట్రోల్ రూమ్ ద్వారా 24/7 పర్యవేక్షించనున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా భద్రత కోసం ఎంపీ ప్రత్యేకంగా కేటాయించిన మహీంద్రా స్కార్పియో వాహనాన్ని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నాగార్జున సిమెంట్స్ వారు సామాజిక బాధ్యతగా (సీఎస్ఆర్) అందజేసిన 55 స్టాపర్ బోర్డులను ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం అందుబాటులోకి తెచ్చారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "సాంకేతికతను జోడించడం ద్వారా నేరాల అన్వేషణలో పోలీసులు మరింత వేగంగా స్పందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ 80 కెమెరాల అనుసంధానం వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు 112 అత్యవసర సేవలను బాధితులకు త్వరితగతిన అందించగలమన్నారు. పోలీసు శాఖకు అండగా నిలుస్తున్న ఎంపీకి, నాగార్జున సిమెంట్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు" అని తెలిపారు. ఎంపీ డాక్టర్ సీ.ఎం.రమేష్ మాట్లాడుతూ ?"అభివ ృద్ధి చెందుతున్న అనకాపల్లిలో ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత. టెక్నాలజీ సాయంతో పోలీసులు నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టాలని కోరుతున్నాను. జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రజాప్రతినిధుల పరంగా పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుంది" అని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క ృష?న్, అర్బన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, బుద్ధ నాగ జగదీష్ (మాజీ ఎమ్మెల్సీ), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఈర్ల శ్రీరామ్ మూర్తి, బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్లు ప్రేమ్ కుమార్, వెంకట నారాయణ, అశోక్ కుమార్, స్వామి నాయుడు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సంపతిపురంలో అధికార పార్టీ భూదాహం

**– ప్రభుత్వ భూమిలో దర్జాగా కబ్జా – జిరాయితీ అంతా ప్రహరి చుట్టి ప్రభుత్వ భూమిలో రోడ్డు – రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న కరెంటు స్తంభం – అయినా తవ్వేసిన వైనం – ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్లు – కొండ గెడ్డకు అడ్డంగా గోడ నిర్మాణం – పట్టించుకోని రెవెన్యూ, విద్యుత్ అధికారులు – చక్రం తిప్పుతున్న లోకల్ నాయకులు**





**అనకాపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలోని సంపతిపురం గ్రామ రెవెన్యూ పరిధిలో అధికార పార్టీ నాయకుల భూదాహం రోజురోజుకూ పెచ్చుమీరుతోంది. జిరాయితీను ఆనుకోని ప్రభుత్వ భూమి కంటికి కనిపిస్తే చాలు ఆక్రమణలకు పూనుకుంటున్నారు. తమకు ఉన్న జిరాయితీ భూమి చుట్టూరా భారీ ప్రహరి చుట్టుకొని రహదారి మాత్రం ప్రభుత్వ భూమిలో నుంచి తీసుకోవడం వెనుక స్థానిక నాయకులు చొరవ చూపారని కాబట్టే రెవెన్యూ సిబ్బంది తత్సారం చేస్తున్నారని సమాచారం. అంతేన ప్రభుత్వ భూమిలోని నిర్మిస్తున్న రహదారి నిర్మాణంలో అడ్డంగా కరెంటు స్తంభం వచ్చినా వదిలిపెట్టకుండా చుట్టూర ఉన్న మట్టిని తవ్వేసి ప్రమాదకరంగా విద్యుత్ లైన్లును ఏక్షణంలో కూలిపోతాయోనన్న భయానక పరిస్థితి ఉండేలా తయారుచేశారు. కొండ గెడ్డను సైతం ఆక్రమణదారుడు మెషిన్లతో తవ్వేసి గోడను నిర్మించేస్తున్నారు. పడమట వైపు కాలువను సైతం ఇష్టానుసారం ఆక్రమించి హద్దులు దాటి ప్రహారి నిర్మిస్తున్నట్లు ఆరోపణలు సైతం ఉన్నాయి. ఇంత జరుగుతున్న రెవెన్యూ సిబ్బంది పట్టనట్టు వ్యవహరిస్తున్నారంటే లోకల్ నాయకుల ప్రమేయం ఏ మేర ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలను అరికట్టాలని డీపట్టా రైతులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు కంటతడి పెట్టించిన కూటమి ప్రభుత్వం

**– మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఆరోపణ**
**– చోడవరం షుగర్ ఫ్యాక్టరీ మూత పడడంతో రైతులకు తీవ్ర నష్టం**
**– చెరుకు రైతుకు కష్టం లేకుండా ఆదుకున్న వైసీపీ ప్రభుత్వం**
**– బి. కింతాడ చెరుకు కాటా వద్ద రైతులతో కలిసి నిరసన**



**దేవరాపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** కూటమి పాలనలో రైతు కంటతడి పెట్టే పరిస్థితి దాపురించిందని, చోడవరం షుగర్ ఫ్యాక్టరీ మూతపడటంతో చెరుకు రైతులు, కార్మికులు ఉపాధి కోల్పోయి ఆకలి కేకలతో అల్లాడుతున్నారని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని బోయలకింతాడలో ఫ్యాక్టరీ పునరుద్ధరణ, క్రషింగ్ ప్రారంభం చేయాలని, రైతుల బకాయిలు చెల్లించాలని కోరుతూ నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫ్యాక్టరీ మూతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులకు, కార్మికులకు ఎప్పుడు కష్టం లేకుండా 90 కోట్ల రూపాయలు వెచ్చించి ఆదుకుందన్నారు. ప్రస్తుతం షుగర్ ఫ్యాక్టరీ మూతపడడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుందని అన్నారు. కూటమి పాలనలో రైతులు ధర్నా చేపట్టే దురద ృష్టకరం వచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో షుగర్ ఫ్యాక్టరీని ఆదుకుంటామని చెప్పిన కూటమి నాయకులు ఏరు దాటాక తెప్ప తగలేసే చందంగా మారారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్, సుగర్ ఫ్యాక్టరీ ఎండి ఆధ్వర్యంలో మహాజన సభ పెట్టి ఎటువంటి పరిస్థితుల్లో తెరవలేకపోయమని రైతులకు తెలియజేయకపోవడం అత్యంత శోచనీయమన్నారు. గ్రామ సచివాలయం నుంచి చెరుకు కాటా వరకు నిర్వహించిన ర్యాలీలో రైతులు పలు డిమాండ్లతో కూడిన ప్లే కార్డ్స్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జోన్–1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ, ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి , జడ్పీటీసీ కర్రి సత్యం, వైస్ ఎంపీపీలు పంచాడ సింహాచలం నాయుడు, ఊర్రోకుల గంగాభవాని ,చోడవరం చక్కెర కర్మాగార చెరుకు అభివ ృద్ధి మండలి(సి.డి.సి) డైరెక్టర్ అన్నం రాము, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు , అన్నం రాము నాయుడు, వరదపురెడ్డి లలితా నాయుడు, కోటాన వెంకటరమణ (ఎల్.ఐ.సి రమణ), గొర్రె పోటు సుధారాణి, వరదపురెడ్డి సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం 22 డిసెంబర్ 2025




## పల్స్ పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ ఇందుమతి



గరుగుబిల్లి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఆదివారం స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమంను ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి మాట్లాడుతూ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేయించాలని కోరారు. ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయని పిల్లలకు సోమ మంగళవారాలలో వేయించడం జరుగుతుందని సర్పంచ్ ఇందుమతి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది తోపాటు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

**– జిల్లాలో ముమ్మరంగా పోలియో చుక్కల పంపిణీ – జిల్లాలో 905 బూత్‌లు, 42 మొబైల్ టీమ్‌ల ఏర్పాటు – మిగిలిన వారికి రేపు ఇంటింటికీ వెళ్లి చుక్కల పంపిణీ – జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి**





**పార్వతీపురం, డిసెంబర్ 21:మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం అత్యంత వేగంగా కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సున్నా నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు.పార్వతీపురం డా. డివిఎమ్ మునిసిపల్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలువేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 42 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మొత్తం 905 పోలియో బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా ఏ ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకూడదనే లక్ష్యంతో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రయాణాల్లో ఉన్న పిల్లల కోసం బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌ల వంటి రద్దీ ప్రాంతాల్లో 19 ట్రాన్సిట్ పాయింట్లను, మారుమూల ప్రాంతాల కోసం 42 మొబైల్ టీమ్స్‌ను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి బూత్‌లోనూ నలుగురు చొప్పున సిబ్బంది విధులు నిర్వహిస్తూ, డేటా ఎంట్రీ, చుక్కల పంపిణీని పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమ విజయం కోసం ఐ.సి.డి.ఎస్, డి.ఆర్.డి.ఎ, విద్యా, విద్యుత్ శాఖలను సమన్వయం చేస్తూ జిల్లా యంత్రాంగం ముందుకెళ్తోందన్నారు. ఉదయం నుంచే తల్లిదండ్రులు తమ పిల్లలతో బూత్‌లకు తరలివచ్చారన్నారు. మధ్యాహ్నం సమయానికే సుమారు 20 శాతం మంది పిల్లలకు చుక్కల పంపిణీ పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. సాయంత్రం వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగనుంది. కేంద్రాలకు రాలేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. ఆదివారం చుక్కలు వేయించుకోలేకపోయిన పిల్లల కోసం సోమవారం, మంగళవారం ఆరోగ్య సిబ్బంది నేరుగా ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తారని, ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి అక్కడే పోలియో చుక్కలు వేస్తారని స్పష్టం చేశారు. ప్రతి తల్లిదండ్రూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, జిల్లాను పోలియో రహితంగా మార్చాలని కోరారు.కార్యక్రమంలో విద్యా, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆశా, అంగన్వాడీ సిబ్బంది ఉన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** పార్వతీపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదివారం ఉదయం ప్రారంభించారు. పలువురు పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. తల్లిదండ్రులతో మాట్లాడి పోలియో చుక్కల ఆవశ్యకతను వివరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ప్రజలు ఉండే దేశం సంపన్న దేశంగా సాగుతుందని పేర్కొన్నారు. దేశంలో పోలియోను దాదాపు పూర్తిగా తొలగించారని, ఇంకా ఏవైనా మిగిలి ఉంటే వాటిని కూడా తొలగించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాయని వెల్లడించారు. రెండు చుక్కలు చాలు అనే నినాదంతో దేశంలో పోలియోను తరిమేసామని చెప్పారు. ఇది కేవలం పల్స్ పోలియో మాత్రమే కాదు భారతదేశ నిర్మాణం అని స్పష్టం చేశారు చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉంటే ఆ దేశ జిడిపి ఘనంగా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్,సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మక్కువలో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు






**మక్కువ, డిసెంబర్ 21, (మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గ పరిధిలో గల మక్కువలో వైయస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వైసీపీ అధ్యక్షులు మావుడి రంగునాయుడు , రాష్ట్ర వైసీపీ నాయకులు మావుడి శ్రీనువాసరావుల ఆధ్వర్యంలో జరిగిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పద్మశ్రీ థియేటర్ ఆవరణలో నాయకులు కార్యకర్తలు అభిమానులు కోలాహలం మధ్య భారీ కేకును కట్ చేసి అభిమాన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా వైసీపీ నాయకులు మావుడి శ్రీనువాసరావు మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి సేవలను కొనియాడారు. అధైర్య పడవద్దని రానున్నది వైసిపి ప్రభుత్వమేనని, రాష్ట్రానికి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. అనంతరం మక్కువలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందరరేగా వైసీపీ నాయకులు మావుడి రంగునాయుడు, మావుడి శ్రీనువాసరావు లు కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీలు నుండి కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

**– ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ – సర్పంచ్ బొంతాడ మహేష్, కాశినాయుడు తదితరులు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణ మూలమని ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి పర్యావరణం పరిరక్షణకు కృషి చేయాలని విషనరీ ఇండియన్స్ అవార్డు గ్రహీత మరి యు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఆదివారం పర్యావరణ పరిర క్షణలో భాగముగా డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు(మహేష్), మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు,గుల్ల అన్నపూర?మ్మ, గుల్ల శంకరరావులుతో కలిసి మొక్క లు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగముగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాల్సిన బాధ్యత అందరిపైన ఉందని పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ ప్రధానమని ఈమేరకు నాటిన మొక్కల చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కోరారు.ఈకార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు(మహేష్) మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, గుల్ల అన్నపూర్ణమ్మ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ,గుల్ల శంకరరావు,గుంట్రెడ్డి హరికుమార్,గుల్ల సింహచలం నాయుడు, పళ్లెం భార్గవ్ రామ్, ఉపాధ్యాయులు బొంతాడ జానకి, చింతాడ తవిటాచారి,చింతాడ రుద్రకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**లక్కవరపుకోట డిసెంబర్ 21 (మేజర్ న్యూస్) :** మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఎల్ కోట మండల ఎంపీపీ జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు అయినా గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్ కోట మండల కేంద్రంలో గల ఎస్సీ బాలుర వసతి గృహంలో కేక్ కట్ చేసి పిల్లలకు పళ్ళు చాక్లెట్ తో పాటు వారు చలికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఉపయోగ పడే 40 దుప్పట్లను పిల్లలకు ఎంపీపీ తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డికి విద్యార్థులు అంటే చాలా ఇష్టమని అందుకే తాను సీఎం అయిన వెంటనే విద్యావ్యవస్థలో సమూల మార్పు తీసుకువచ్చి బడిని గుడిలా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయడంతో పాటు పిల్లలందరూ చదువుకోవాలనే సంకల్పంతో అమ్మఒడి విద్యాధీవెన వంటి పథకాలను పేద విద్యార్థుల అభ్యున్నతికి ఉపయోగపడే విధంగా ప్రవేశ పెట్టారు అని ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టి కార్పొరేట్ స్కూల్ విద్యార్థులతో సమంగా పోటీపడేలా ప్రభుత్వ పాఠశాల విద్యా బోధన మార్పులు తీసుకొచ్చారని చదువు ఉంటే సంస్కారం ఉంటుందని తద్వారా మనిషి అభివృద్ధి సాధించగలుగుతాడనే నమ్మకంతో పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు అందరూ బాగా చదివి వృద్ధిల్లోకి రావాలని కోరుకున్న ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అందుకే పిల్లల సమక్షంలో ఆయన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగిందని ఎంపీపీ తెలిపారు పేదల పెన్నిధిగా కొలవబడ్డ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం గా రావాలని కోరుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు జగనన్నా అని ముద్దుగా విద్యార్థులందరూ పిలుస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎడ్ల కిషోర్ కుమార్ స్వామి నాయుడు గణేష్ జగ్గనదొర తదితరులు అలాగే కృష్ణమ్మ దొర కొట్యాడ శ్రీనివాసు కోళ్ల శ్రీను ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం : నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య

**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 21: మేజర్ న్యూస్ :** పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పునరుద్ఘాటించారు. నగరంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పిల్లలకు చుక్కల మందులను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు చుక్కల మందులను వేయవచ్చని చెప్పారు. ఈ విషయంలో ఏ ఒక్కరికి అపోహలు ఉండరాదని చెప్పారు. ఈనెల 24వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. మిగిలిపోయిన పిల్లలకు కూడా ఈ రెండు రోజుల్లోగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.



### పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన స్టేట్ అబ్జెర్వర్

## డా కె.రమేష్, ఆర్.బి.ఎస్.కె.జిల్లా కోఆర్డినేటర్ సుబ్రమణ్యం



**కొత్తవలస. డిసెంబర్21 మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తవలస వియ్యంపేట. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఆదివారం ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు స్టేట్ అబ్జర్వర్ డాక్టర్ కె రమేష్. ఆర్ బి ఎస్ కే జిల్లా కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం పల్స్ పోలియో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా పరిశీలించేందుకు వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు ఈ విషయంపై వైద్యులు డాక్టర్ గోపాలకృష్ణ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పల్స్ పోలియో యాక్షన్ ప్లాన్, ఎన్ని బూత్స్ పనిచేస్తున్నాయి. మీ ఏరియా లో 0 టూ 5 ఇయర్స్ పిల్లలు ఎంత మంది, ఉన్నారో అని ఎన్ని టీమ్స్ పనిచేస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. వియ్యంపేట పి.హెచ్.సి.పరిధిలో వియ్యంపేట లో ఎంపీపీ గోపమ్మ, సర్పంచ్ పులిబంటి రాము, వైద్యాధికారి డా గోపాలకృష్ణ, డా సింహాద్రినాయుడు రామలింగాపురం లో పి. ఏ. సి ఎస్. చైర్మన్ కోళ్ల శ్రీను, వీరభద్రపురం లో దాసరి కార్పోరేషన్ చైర్మన్ పి.వి.రత్నాజీ,చీడివలస లో ఎంపీ. పి. టి. సి. లెంక వరహాలు, సర్పంచ్ చలుమూరి అప్పలనాయుడు, తుమ్మికాపల్లి లో విరోతి కొండలరావు, తుమ్మికాపల్లి గేట్ దగ్గర పిల్లా అప్పలరాజు, నిమ్మలపాలెం లో కొట్యాడ శ్రీనివాసరావు, అప్పన్న పాలెం లో కోన దేముడు పిల్లలకి పోలియో చుక్కలువేశారు.

# సంబరాల వేడుక.. సందడిగా చేయగా...





**భోగాపురం, డిసెంబర్ 22 (మేజర్ న్యూస్) :** అక్కడ ఓ సంబరం.. చిన్నా పెద్దా తేడా లేని అభిమాన సంబరం.. భోగాపురం మండలం ఆమటాం రావివలస సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశాఖ ప్రధాన పార్టీ కార్యాలయంలో 2వేల మంది అభిమానుల సమక్షంలో 53కేజీల భారీ కేక్ ను కట్ చేసి హ్యాపీ బర్త్ డే జగనన్నా అంటూ ప్రతీ నోటా జగన్ మాట హోరెత్తింది. ఈ కార్యక్రమంలో భాగంగానే అదే గ్రామానికి చెందిన 11మంది చిన్నారుల పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు, వార్డు సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**తెర్లాం, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తెర్లాములో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.బూర్జి వలస గ్రామంలో సర్పంచ్ ప్రతినిధి పైల గణపతి రావు(గణేష్,) ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తీపి మిఠాయిని అందరూ పంచుకున్నారు అన్నదాన కార్యక్రమాన్ని భారీగా ఏర్పాటు చేసి జయప్రదం చేశారు. అదేవిధంగా పెరుమాలి నగరాల వీధిలో వైయస్సార్ పార్టీ నాయకులు అభిమానులు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన్నప్పలనాయుడు ఆదేశాల మేరకు జేమ్స్ ఆసుపత్రి వారి సహాయ సహకారంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువత ముందుకు వచ్చి రక్తదానంలో చురుగ్గా పాల్గొని విజయవంతం చేశారు కార్యక్రమంలో వైద్య అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు వైస్ ఎంపీపీ ప్రతినిధి పి.అప్పలరాజు బొబ్బిలి వైఎస్ఆర్సిపి బిసి సెల్ అధ్యక్షులు గడే రాము పెరు మాలి గ్రామ మాజీ సర్పంచ్ కొరగంజి వెంకట అప్పారావు గ్రామ పెద్దలు నగరాల సేవా సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుస్తక పఠనం ఎంతో మేలు.. గ్రంధాలయాలకు తరచుగా వెళ్ళు..



**తెర్లాం, డిసెంబరు 21 మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలకు తరచుగా రావాలని వచ్చి పుస్తక పఠనం చేయాలని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు .ఆదివారం చదవడం మాకిష్టం అన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ ముఖ్యంగా ఖాళీ సమయంలో గ్రంథాలయాలకు రావాలని వచ్చి పురాణ ఇతిహాస రామాయణ భాగవత పుస్తకాలను చదివి జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చును అన్నారు. పిల్లలు వారికి కావలసిన హాస్య కథలు చిత్రలేఖనం రంగవల్లికలు జానపద చారిత్రాత్మకమైన పుస్తకాలు చదివి మరింత లోకజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చును అన్నారు. అలాగే నిరుద్యోగ యువత వచ్చి తమకు కావలసిన పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మనశ్శాంతి కోసం మనోవికాసం కోసం ఏర్పాటు కాబడిన గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని అందుకు ప్రతి ఒక్కరు గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయనతోపాటు నెమలం క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె విష్ణు పాఠకులు విద్యార్థులు పిల్లలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోలో స్కౌట్స్ సేవలు



**బాడంగి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ప్రతిష్టాత్మక పల్స్ పోలియో కార్యక్రమంలో పీఎం శ్రీ జడ్పీ పాఠశాల బాడంగికి చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు విశేష సేవలందించారు. స్కౌట్స్ మాస్టర్ కొల్లి ఈశ్వరరావు, గైడ్ కెప్టెన్ ఉమాదేవి సూచనల మేరకు ఆదివారం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో బూత్‌ల వద్ద విధులు నిర్వహించారు. తల్లిదండ్రులకు పోలియో చుక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం, చుక్కలు వేయించని పిల్లలను గుర్తించి బూత్‌లకు తీసుకురావడంలో సహకరించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థుల సేవాభావాన్ని ప్రశంసించారు.

## ఉప్పాడపేటలో జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు



**భోగాపురం, డిసెంబర్ 22 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు భోగాపురం మండలం ఉప్పాడపేటలో ఘనంగా జరిగాయి. మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో 53కేజీల భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో వివిధ గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సందడి వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో వైకాపా మండల ఉపాధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావాడ బాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ పచ్చిపాల గురునాథరావు, సుందర హరీష్, ఎర్రప్పలనారాయణ, యువజన విభాగం నాయకులు శీరపు గురునాథరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 21: మేజర్ న్యూస్ :** పిల్లల భవిష్యత్, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, పోలియో నుండి వారికి సంపూర్ణ రక్షణ కల్పించడం తప్పనిసరని రోటరీ క్లబ్ చైర్మన్ ఫర్ పోలియో పల్స్ శ్రీనివాసరావు అన్నారు. 0-5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్ప కుండా పోలియో చుక్కలు వేయించుకోవాలని చెప్పారు. తోటపాలెంలో పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ వరకు పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలు ఉంటాయని చెప్పారు. ఇప్పుడు చుక్కలు వేయించని పిల్లలకు ఈనెల 22,23,24 తేదీల్లో వేయించాలని కోరారు.

## వాడ వాడలా పల్స్ పోలియో
## కళ్ళే పల్లి కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్



**లక్కవరపుకోట (మేజర్ న్యూస్) :** మండలంలో వాడ వాడ లా పల్స్ పోలియో పండగ లా జరిగింది. 0-5 ల్ల లోపు పిల్లలు గల తల్లులు నిర్దేశించిన పోలియో కేంద్రం కి వెళ్లి తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించారు మండలం లో 3973 మంది పిల్లలు ఉండగా వారందరికీ డాక్టర్ అనిల్ కుమార్ ఇతర అధికారులు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. కళ్ళే పల్లి కేంద్రంను ఎల్ కోట మండలం ఇంచార్జి తహసీల్దార్ టి రమేష్ ఆదివారం పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు అక్కడ కేంద్రం లో మొత్తం 0-5 వయసు గల పిల్లలు 350 మంది వున్నారు వీరందరికి పోలియో వేక్సిన్ తప్ప కుండా అందేలా చర్యలు తీసుకోవాలి అని వైద్య సిబ్బంది కి సూచించారు పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తహసీల్దార్ పేర్కొన్నారు.

# పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం



**బాడంగి, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్) :** పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని బాడంగి గ్రామ సర్పంచ్ కండి రమేష్ తెలిపారు. ఆదివారం బాడంగిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో నిర్మూలనకు ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తున్నాయని అన్నారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదు ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని, ఎలాంటి అపోహలకు తావు లేకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 24 వరకు కార్యక్రమం కొనసాగుతుందని, మిగిలిపోయిన పిల్లలందరికీ చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో అడ్వకేట్ గుణుపూరు స్వామి నాయుడు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పోలియో రహిత దేశం కావాలి : ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



**భోగాపురం, డిసెంబర్ 22: మేజర్ న్యూస్ :** భారతదేశం పోలియో రహిత దేశంగా మారాలంటే ప్రతి తల్లిదండ్రుల్లో అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ఆదివారం మండలంలోని పోలిపల్లి గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి పలు అంశాలను తెలియజేసారు. పోలియో రహిత భారతదేశం లక్ష్యంగా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పిల్లల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యం ఉందని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిపల్లి పి.హెచ్.సి వైద్యాధికారిణి మనస్వి, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో అక్కున చేర్చే ఆశ్రయం..

### రూ.2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**భోగాపురం, డిసెంబర్ 22: మేజర్ న్యూస్ :** కష్టాల్లో ఉన్నవారికి బాసటగా నిలుస్తూ నేనున్నానంటూ చేయూతనిచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండగా ఎలాంటి అధైర్యం చెందొద్దని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్చార్జి కర్రోడు బంగార్రాజు అన్నారు. ఆదివారం పోలిపల్లి తన స్వగృహంలో రావాడ గ్రామానికి చెందిన దంతులూరి అప్పలనరసమ్మ కు సీఎం రిలీఫ్ ఫండ్ రూ 2 లక్షల చెక్కును అందజేసారు. వైద్య ఖర్చులు నిమిత్తం ఈ నగదు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అవనాపు నారాయణరావు, అవనాపు శ్రీనివాస రావు, పట్నాన అప్పలనాయుడు, బండారు అప్పారావు, బండారు సన్యాసి రావు, అవనాపు వెంకటరమణ, అవనాపు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే మై భారత్ క్రీడలు



**చీపురుపల్లి డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించెందుకే మై భారత్ క్రీడలు కార్యక్రమ లక్ష్యమని భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ సహా ఇంచార్జి మన్నెపూరి శ్రీనివాసరావు అన్నారు. భారత ప్రభుత్వం క్రీడా, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన మై భారత్ కార్యక్రమం ద్వారా యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారి క్రీడా ప్రతిభ దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతునట్టు తెలిపారు. యువత క్రీడల వైపు మరింత ఆకర్షితులై శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా యువజన కోఆర్డినేటర్ ప్రేమ్ భారత్, నవ భారత్ ఫౌండేషన్ చైర్మన్ హరి ఉజ్జురి, రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ గోవింద రాజులు, బీజేపీ జిల్లా నాయకులు సరిది దుర్గాప్రసాద్, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మగంటి వంశీ, పీడీలు కె.వేణుగోపాల్, పిసి స్వరూప్, ఆశయ కార్యదర్శి మీసాల లక్ష్మణ్, జనసేన సీనియర్ నాయకులు శిగ మహాదేవ నాయుడు, క్రీడాకారులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చుక్కల మందుకు చక్కని స్పందన



**రామభద్రపురం, డిసెంబరు 21 (మేజర్ న్యూస్) :** మండలంలో ఆదివారం జరిగిన పల్స్పొలియోకు చక్కని స్పందన లభించింది. ఆరికతోట పీహెచ్సీ పరిధిలో 23 కేంద్రాల ద్వారా (0 నుంచి 5 సంవత్సరాల వయసుగల 2001 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పీహెచ్సీ వైద్యాధికారులు అపర్ణ, గాయత్రి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ఉదయం నుంచే ఈ పోలియో చుక్కలు వేశారు. ఇంకా మిగిలిపోయిన వారికి మరో రెండు రోజులు ఇంటింటికి వెళ్లి ఈ పోలియో చుక్కలు వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవో రెడ్డి, ఫార్మసిస్టు పొట్టా కిశోర్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే రామభద్రపురం పిహెచ్సి పరిధిలో కూడా ఈ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రామభద్రపురం బస్సు కాంప్లెక్స్ వద్ద ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో రామభద్రపురం పీహెచ్సీ వైద్యాధికారులు లక్ష్మీ, దిలీప్క మార్లు పాల్గొన్నారు.

# చిన్నారులంతా పల్స్ పోలియో చుక్కలు వేసుకోవాలి



**టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ**

**రామభద్రపురం మేజర్ న్యూస్ (21 డిసెంబర్) :** ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులంతా పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేసుకోవాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు రామభద్రపురం మేజర్ పంచాయతీలో అంగన్వాడీ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను ఆయన చేతుల మీదుగా వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో చుక్కలు వేసుకుంటే వికలాంగత్వం ఇక ఉండదని ఆయన అన్నారు ప్రతి ఏడాది చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రామభద్రపురం పిహెచ్సి డాక్టర్ దిలీప్ కుమార్ అంగనవాడి కార్యకర్త పూడి చిన్నమ్మలు గ్రామ పెద్దలు చింతల చెన్నమ్మ తల్లి మజ్జి రమేష్ కానీ మెరక వెంకటే కంది మేరక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి తీరాన గౌరీ నాయుడుకు సాహితీ పురస్కారం



**లక్క వరపు కోట డిసెంబర్ 21 (మేజర్ న్యూస్) :** కందుకూరి వీరేశలింగం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విశ్వసాహితీ కళావేదిక సౌజన్యంతో ఆదివారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన సాహితీ మహోత్సవంలో యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కన్వీనర్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్, కిత్తన్నపేట గ్రామానికి చెందిన డాక్టర్ కిలారి గౌరీ నాయుడు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొని కవితా పఠనం చేశారు. సామాజిక చైతన్యానికి కందుకూరి వీరేశలింగం సాహిత్యం ద్వారా చేసిన క ృషి అనే అంశంపై ఆత్మీయ ప్రసంగం చేశారు. అలాగే కందుకూరి వీరేశలింగం ప్రభుత్వ కళాశాలలో మానవీయ శాస్త్రాలను చదువుతున్న విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా వివరించారు. సాహిత్య, సంగీత ,సాంస్క ృతిక ,కళారంగాలలో గౌరీనాయుడు చేస్తున్న క ృషిని రచయిత్రి రమా దేవి సభకు పరిచయం చేశారు. ముగింపు సభలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామక ృష?, విశ్వసాహిత్య కళావేదిక గౌరవ అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ డిపార్ట్మెంట్ సీఈఓ మల్లికార్జునరావు, కందుకూరి వీరేశలింగం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపాణ్యం, కళాశాల ద్వితీయ భాషల విభాగ అధ్యక్షులు డాక్టర్ సంజీవరావు రాజమహేంద్రవరం సాహిత్య రంగ ప్రముఖులు తదితరులు గౌరి నాయుడుని ఘనంగా సన్మానించి సత్కరించారు. సంఘసంస్కర్త, తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు, స్త్రీల విద్య కోసం ఉద్యమించిన మహోన్నత వ్యక్తి కందుకూరి వీరేశలింగం నడయాడిని నేలపై సత్కారం జరగడం జీవితంలో మరుపురాని సన్నివేశంగా మిగిలిపోతుందని గౌరీ నాయుడు ఆనంద వ్యక్తం చేశారు. సాహితీ సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# ప్రజా పరిపాలన అందించినందుకే ప్రజల ఎప్పుడూ జగన్‌ను మరిచిపోరు" మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ"



గుర్లకి,(గరివిడి)డిసెంబర్21 మేజర్ న్యూస్: ప్రజా పరిపాలన అందించినందుకే ప్రజలు ఎప్పుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మర్చిపోరని విపక్ష నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు.ఆదివారం గరివిడి వైసీపీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నేత ృత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ హాజరయ్యారు.మాజీ పార్లమెంట్ సభ్యులు బొత్స ఝన్సీ లక్ష్మి,మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్,పార్లమెంట్ పరిశీలకులు కిల్లి సత్యనారాయణ,ధీరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బొత్స సందీప్,యువ నాయకురాలు డాక్టర్ బొత్స అనూష పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు . ముందుగా భారీ కేక్‌ను కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బొత్స ప్రారంభించి,రక్తదాతలను అభినందించారు.అనంతరం కార్యకర్తలు ఉద్దేశించి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. “రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న రాక్షస పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది. పేదవాడి పెన్నిధి జగన్మోహన్ రెడ్డికి దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంపై కేంద్రం చేస్తున్న కుట్రల వెనుక చంద్రబాబు హస్తం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గ్రామీణ పేదలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. కేంద్రం పథకాన్ని నిర్వీర్యం చేస్తుంటే బాబు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కేవలం రెండు మూడు మీడియా ఛానళ్లలో హడావిడి తప్ప, క్షేత్రస్థాయిలో పాలన పూర్తిగా గాడి తప్పిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. జగన్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను అటకెక్కించి, ప్రజలను వంచించడమే ధ్యేయంగా రెడ్ బుక్ పరిపాలన ఈ ప్రభుత్వం సాగిస్తుందన్నారు, ప్రజలు త్వరలోనే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.మాజీ ఎంపీబెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులకు ప్రజల కష్టాలు పట్టడం లేదు. జగన్ ప్రవేశపెట్టిన విప్లవాత్మక మార్పులను చూసి ఓర్వలేక కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఉపాధి హామీ నిధులను దారి మళ్లించి పేద నోటి దగ్గర కూడును లాగేసుకుంటున్నారు” అని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ బొత్స సందీప్, డాక్టర్ అనూష మాట్లాడుతూ.. జగన్ నాయకత్వంలో యువత మరియు మహిళా సాధికారత కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొని తమ అభిమాన నాయకుడికి నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నేతలు మీసాల విశ్వేశ్వరరావు పొట్నూరు సన్యాసినాయుడు, ఇప్పిలి ఆనంత్, వలి రెడ్డి శ్రీనివాస్, మీసాల వరహాల నాయుడు, సీరా అప్పలనాయుడు, తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకార సొసైటీ నాయకులకు సన్మానం



**భోగాపురం, డిసెంబర్ 22: మేజర్ న్యూస్ :** భోగాపురం మండలం కొండ్రాజుపాలెం గ్రామ మత్స్యకార సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నికైం ది. ఈ సందర్భంగా పోలిపల్లి ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు స్వగృహం వద్ద సొసైటీ నాయకులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వాసుపల్లి బుడ్డయ్య, ఉపాధ్యక్షులు వాసుపల్లి తిక్కోడులను దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నారావు, టీడీపీ నాయకులు బడే గురుమూర్తి, బడే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రెల్లి గౌరమ్మపేటలో గౌరమ్మ సంబరాలు అన్న సమారాధన

**లక్కవరపుకోట మేజర్ న్యూస్ డిసెంబర్ 21 :** మండలంలోని రెల్లి గౌరవంపేట గ్రామంలో నిర్వహిస్తున్న గౌరవ సంబరాల్లో భాగంగా సోమ వారం ప్రసిద్ధ శ్రీకాకుళం భజన మండలి వారిచే ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు ముద్దాల రామ్మూర్తి కుటుంబ సభ్యులు శ్రీ రామ భజన మండలి సభ్యులు తెలిపారు గ్రామ ఆచారం ప్రకారము దసరా వెళ్లిన 5వ రోజు నుంచి గౌరమ్మను ప్రతిష్టించి 90 రోజులు పూజలు ప్రత్యేక ప్రజలు నిర్వహించి అమ్మవారిని భక్తి శ్రద్ధ లతో నిమజ్జనం చేస్తాము అని ఇది ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న ఆచారంగా వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉత్తరాంధ్రాకి పేరు గాంచిన శ్రీకాకుళం భజన మండలి రావాడ అప్పలదాసు మనువడు భజన పాటల రచయిత కవి కంచి దాసు బృందం చే బయటో భజన కార్యక్రమం నిర్వహించడంతో పాటు మధ్యాహ్నం గ్రామస్థులు ఆర్థిక సహాయం తో అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు గౌరమ్మ సంబరాలు సందర్భంగా ప్రతిరోజు పిల్లలుపెద్దలు ఆధ్వర్యంలో గ్రామం లో సంబరాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.

## ఘనంగా మాజీ సీఎం జగనన్న పుట్టినరోజు వేడుకలు



**గరుగుబిల్లి ,డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి ,వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడు కలను ఆదివారం ఘనంగా నిర్వహిం చారు.ఈసందర్భంగా మాజీ ముఖ్య మంత్రివర్యులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వైకాపా కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు తదితరులు కేక్ కట్ చేశారు.అనంతరం పలువురికి జడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయు డు,కేతిరెడ్డి అచ్యుతరావులు కేక్ తినిపించారు.మాజీ సీఎం వై ఎస్ జగన్మో హన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందు మతి, పెద్దూరు ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరడుబిల్లి జనార్ధన నాయుడు, దాసరి శ్రీనివాసరావు మరడాన సీతమునాయుడు, తెంటు ఎల్లము నాయుడు,ముగిది సింహాచలంనా యుడు, బొబ్బిలి వెంకటదామోదర రావు, గంట సింహాచలంనాయుడు, మరడాన వెంకటనాయుడు,మర్రాపు క ృష?మూర్తి,తెర్లి వసంతకుమార్ తదిత రులు రోగులకు పళ్ళు రొట్టెలు పంణీ చేశారు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి గౌరునాయుడు,మార్కొండ వాసు నాయుడు,బొత్స అప్పల నాయుడు, అక్కేన వెంకటనాయు డు,శెట్టి శ్రీనివాసరావు,ముగిది సింహాచలం నాయుడు,గుంట్రెడ్డి చంద్రశేఖరరావు, అశోక్ బ్రహ్మ, బొబ్బిలి వెంకట దామోదరరావు, మర్రాపు శ్రీనువాసరావు, చందక వెంకటేష్, గొట్టాపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎంపీ ఎమ్మెల్యేలు



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ అభివృద్ధికి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ లు శ్రీకారం చుట్టారు. ఆసుపత్రిలో నూతనంగా ఆర్ హెచ్ ఐమిగ్నేసిత ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో కోటి 40 లక్షల రూపాయలతో డి అడిక్షన్ సెంటర్, ఫీడింగ్ అండ్ వెయిటింగ్ హాల్ మరియు మార్చురీ రూమ్ బ్లాక్ లో మూడు భవనాల శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , ఎంపీ సీఎం రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ, కొత్తగా మూడు సెంటర్ల ప్రారంభించడానికి సుమారు కోటి నలభై లక్షల రూపాయలతో నిధులు ఇచ్చిన నాగేశ్వరరావు ఆర్ హెచ్ ఐ మిగ్నేసిత ఇండియా లిమిటెడ్ కంపెనీ వారికి ముందుగా ధన్యవాదాలు తెలుపుతూ, ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ జిల్లా హాస్పిటల్ యొక్క రూపురేఖలు మార్చాలని కార్యక్రమం మొదలు పెట్టాము. దీనికి దోహదపడ్డ ముఖ్యమైన వ్యక్తి అనకాపల్లి జిల్లా కలెక్టర్ అని వారికి ధన్యవాదాలు తెలియపరుస్తున్నానని,, ఈ ప్రభుత్వం వచ్చాక ఒక కొత్త సిటీ స్కాన్, తొమ్మిది పడకల డయాలసిస్ సెంటర్,. కోటి 20 లక్షల రూపాయలతో బ్లడ్ ఫాస్మా సెంటర్ ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కోటి 40 లక్షలు రూపాయలతో హాస్పటల్ ఆధునికరణ చేయడానికి, దీంతోపాటు ఆరు ఆపరేషన్ థియేటర్స్ నవపాన్ కంపెనీ సహకారంతో 80 లక్షల రూపాయలతో మోడరన్ థియేటర్లుగా చేయడం జరిగిందని, ఎన్టిపిసి నుంచి 48 లక్షల రూపాయలు కాంపౌండ్ కట్టడానికి, మన హాస్పిటల్ కూడా పిపా స్కాన్ ఒకటి శాంక్షన్ అయిందని, అత్యధికంగా నేచురల్ గా నార్మల్ డెలివరీ అయ్యేది మన హాస్పిటల్ లోని దానికి సహకరిస్తున్న డాక్టర్లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. ఈ హాస్పిటల్ కి సంబంధించి అన్ని విభాగాల్లో కూడా డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం నుంచి మన ఆస్పత్రికి 22 కోట్ల రూపాయల తో క్రిటికల్ ట్రామాకేర్ సెంటర కూడా శాంక్షన్ అయిందని, దీనికి సంబంధించి మిషన్స్ కి ఎనిమిది కోట్ల రూపాయల అవుతుందని,ఈ ట్రామాకేర్ సెంటర్ ని కేంద్రమంత్రి శ్రీ నడ్డా తో ప్రారంభించడానికి సహకారం చేయవలసిందిగా ఎంపీ లిసీఎం రమేష్ ని కోరారు. 11 గ్రామాలకు కిడ్నీ పేషంట్లకి ఇక్కడే ఉచితంగా మందులు పంపిణీ కార్యక్రమం చేపడుతుందని, జిల్లా హాస్పిటల్ కాబట్టి దాని తగ్గట్టు త్వరలోనే 200 పడకల హాస్పిటల్ ని 400 పడకల హాస్పిటల్ గా అయ్యే విధంగా చేయాలని ఉద్దేశంతో ఉన్నామని, దీని స్థలం కోసం ముఖ్యమంత్రి ని అడిగామని, త్వరలోనే 400 పడకల ఆస్పటల్గా తయారు చేసి రాష్ట్రంలోనే రోల్ మోడల్ హాస్పిటల్ గా తీర్చిదిద్దే అవసరం ఉందని అన్నారు. పరిశ్రమలకి చుట్టుపక్కల ఉన్న గ్రామాలను దత్తత తీసుకొని హాస్పిటల్స్ కి, విద్యా, వైద్య, నీరు సదుపాయాలు కల్పించాలని సామాజిక పనులు చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**పరవాడ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా పెందుర్తి సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ హజరై రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, జడ్పిటిసి పిఎస్ రాజు, రాష్ట్ర కార్యదర్శి గండి రవి లతో కలిసి జన్మదిన కేక్ ను కట్ చేశారు. ఈ జన్మదిన వేడుకలో సర్పంచ్ లు బొండా కనకారావు, కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, గొర్లి గోపిఅమ్మలు, పల్లా (కబాడీ) అప్పారావు, పెది శెట్టి పూజా శేఖర్ పార్టీ సీనియర్ నాయకులు చుక్క రామునాయుడు మెంటి మహేష్ చల్లా కనకారావు సుందరపు అప్పారావు ఐడి బాబు పైల అప్పలనాయుడు దళాయి నదియా, బోడ్డపల్లి హేమంత్ పైలా రాధాకృష్ణ, స్పీడ్ మసేను, బత్తి అప్పారావు అడ్డూరి శ్రీను సమ్మంగి హరీష్, కుండ్రపు తాతాజీ,తోట పవన్, గండి సూరిబాబు, సత్తీలు,ఎడ్ల నాయుడు,గంజి వెంకటలక్ష్మి,పైలా అప్పలనాయుడు, గరగ పైడంనాయుడు, లాలం రవీంద్ర, చుక్క కాశి, వర్రీ నరసింహమూర్తి, వర్రీ హరి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండకర్ల ఇచ్చా ఫౌండేషన్‌లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అచ్చుతాపురం, డీసంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు మరియు వైయస్ఆర్.సిపి అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో సందర్భంగా, అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, కొండకర్ల, ఇచ్చా ఫౌండేషన్‌లి లో అనకాపల్లి జిల్లా వైయస్ఆర్.సిపి "ఐటి వింగ్" అధ్యక్షులు పల్లేల సాయి కిరణ్ ఆధ్వర్యంలో భారీ మందుగుండు నడుమ, భారీ కేక్ కటింగ్ చేసి జన్మదినోత్సవాన్ని సెలబ్రేట్ చేసుకోవడం జరిగింది, పిల్లలకు మధ్యాహ్న భోజనం, ఫ్రూట్స్ మరియు స్విట్స్ డిస్ట్రిబ్యూషన్ మరియు ఐటి వింగ్ టీమ్ చేతులుమీదగా ఇచ్చా ఫౌండేషన్ కి 5000 /- ఆర్థిక సాయం అందించటం జరిగింది... అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రింట్ & ఎలెక్ట్రానిక్ మీడియాతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. మాజీ ప్రభుత్వ విప్ మరియు యలమంచిలి నియోజకవర్గం వైయస్ఆర్.సిపి సమన్వయకర్తబి కరణం ధర్మశ్రీ అనకాపల్లి నియోజకవర్గం వైయస్ఆర్.సిపి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ వైఎస్ఆర్సిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మరియు అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైయస్ఆర్.సిపి ఐటి వింగ్ కమిటీ సభ్యులు, ఎంపీపీ లు, సర్పంచ్ లు, జడ్పీటీసీ లు, అనకాపల్లి, అచ్యుతాపురం మునగపాక మండలాల ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాలో ఉన్న ముఖ్య నాయకులు,కార్యకర్తలు, సుమారు 100 మందికి పైగా అభిమానులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో ఘనంగా జగనన్న పుట్టినరోజు వేడుకలు

**అనకాపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపాలపురం గ్రామంలో జీఎస్బీ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎంపీపీ గొల్లపల్లి సూరిబాబు హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు, జీఎస్బీ యువసేన సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, యువకులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రిలో శాసనసభ్యులు కొణతల రామకృష్ణ తో కలిసి పిల్లలకు పోలియో చుక్కలేసిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - అర్జీలను మీ కోసం వెబ్ సైట్ లో కూడ నమోదు చేయవచ్చు

### : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్ ) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటన లొ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లా లో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు (మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## మాకవరంలో ఘనంగా వైఎస్ జగనన్న జన్మదిన వేడుకలు



అనకాపల్లి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్: మండలంలోని మాకవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్ విచ్చేసారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాకవరం గ్రామపార్టీ అధ్యకుడు నీటిపల్లి అప్పారావు, గ్రామ యూత్ అధ్యకుడు నమ్మి గోవిందు, మాజీ సర్పంచ్లు, మాజీ వైస్ సర్పంచ్లు, స్కూల్ ఛైర్పర్సన్, వార్డు సభ్యులు, వైఎస్సార్ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం



**దేవరాపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధి నివారణ సాధ్యమవుతుందని మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని స్థానిక అంబేద్కర్ కళా వేదిక వద్ద ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మతో కలిసి ఆమె ప్రారంభించారు. తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 11 సచివాలయాల పరిధిలో పోలియో చుక్కలు పంపిణీ కార్యక్రమం జరిగింది. 5 సంవత్సరాలలోపు ఉన్న 2025 మంది చిన్నారులకు మూడు రూట్లలో మొత్తం 31 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారిణి ఈ.పూజ్య మేఘన తెలిపారు. రైవాడ గ్రామంలో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, బి. కింతాడలో, గ్రామ శాఖ అధ్యక్షులు కొమర బాబురావు, టిడిపి తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఈశ్వరరావు, దీవి శంకర్, గుల్లిపల్లి మురళి, గుల్లిపల్లి అర్జునరావు, గవిరెడ్డి సింహా, బండారు అప్పలనాయుడు, కె. జ్వాలా, అల్లు అబద్ధం, శివ శంకర్, కొల్లి సురేష్, సబ్బవరపు మాలిబాబు, హెచ్ఎస్ జి.కె పుష్పరాజ్, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునగపాకలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**మునగపాక, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు, వైసీపీ పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కొండకర్ల ఇచ్చా ఫౌండేషన్ లో అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, బొడ్డేడప్రసాద్, కరణం ధర్మశ్రీ వారికి భోజన సదుపాయం కల్పించారు,ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక, దళారులకు, బ్రోకర్లకు, పథకాలు అందుతున్నాయని అన్నారు, నిజమైన అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను మంజూరు చేయలేదని, రైతు భరోసా, ఉచిత గ్యాస్, అమ్మ ఒడి, ఏ పథకాలు ప్రజలకు అందలేదని బొడ్డేడ ప్రసాద్ అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, సర్పంచులు దిమ్మల అప్పారావు, దాసరి అప్పారావు, సుందరపు తాతాజీ, బొడ్డేడ శ్రీనివాసరావు,భీశెట్టి గంగప్పలనాయుడు, ఎంపీటీసీలు మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు,ఇళ్ల నాగేశ్వరరావు,బొడ్డేడ బుజ్జి, మల్ల కాశి సురేష్, నాయకులు పెతకం శెట్టి రామ జోగినాయుడు,మల్ల కనుము నాయుడు,మొల్లేటి శంకర్,మొల్లేటి వినోద్, ఆడారి కాశి బాబు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం..

**– చిన్నారుల భవిష్యత్తుకు 'రెండు చుక్కలు**

**– పలు కేంద్రాల్లో పల్స్ పోలియో చుక్కలు వేసిన కౌన్సిలర్ చింతకాయల పద్మావతి**



**నర్సీపట్నం డిసెంబర్ 21 మేజర్‌న్యూస్:** చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి పిలుపునిచ్చారు. ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, ఆమె స్థానిక వెలమ వీధి, గచ్చపు వీధి, తోట వీధి మరియు చిదుగుమ్మల ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించి, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ... పోలియో మహమ్మారిని పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వారి తల్లిదండ్రులు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నక్కపల్లిలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**నక్కపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన నక్కపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష ఆద్వార్యంలో ఇంచార్జ్ కంబాల జోగులు ఘనంగా నిర్వహించారు. ముందుగా నక్కపల్లి ఆంజనేయ స్వామి గుడి లో మాజీ ముఖ్యమంత్రి జగన్ పెరట పూజలు జరిపించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక, దళారులకు, బ్రోకర్లకు, పథకాలు అందుతున్నాయని అన్నారు, నిజమైన అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను మంజూరు చేయలేదనిఅన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపిపి ఎమ్. రత్నం, వెలగా ఈశ్వరరావు, శూరకాసుల గోవిందు, పాపారావు, కొప్పిసెట్టీ హరి, కోవిరి రమణ, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయండి



**నర్సీపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఈనెల 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికులకు బలిఘట్టంలో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు అనంతరం మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్ సంక్షేమానికి ప్రభుత్వం నిధులు ఉన్నప్పటికీ ఖర్చు చేయలేదని బిల్డింగ్ వర్కర్లు లేబర్ బోర్డులో సభ్యత్వం ధర బిల్డింగ్ రంగ కార్మికులు నమోదయ్యారని గత ఆరు సంవత్సరాల నుంచి బిల్డింగ్ వర్కర్లకు సంక్షేమ బోర్డు నుంచి రావలసిన సంక్షేమ పథకాలు ఏమీ రావడం లేదని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడిసిన పనిగంటల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు జనవరి 4వ తేదీన వైజాగ్ ఆర్కే బీచ్ లో జరిగే బహిరంగ సభను కార్మికులందరూ చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిరంజీవి గంటల శివ రమణ పాల్గొన్నారు.

# లక్ష్యానికి చేరువలో పల్స్ పోలియో కార్యక్రమం





**రావికమతం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం మొదటిరోజు లక్ష్యానికి చేరువులో ముగిసింది రావికమతం పిహెచ్సి పరిధిలో 3641 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 3471 మందికి పోలియో చుక్కలు వేయగలిగేరు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2230 మందికి పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 1938 పిల్లలకు పోలియో చుక్కలు వేయగలిగారు. సోమవారం మంగళవారం ఇంటింటికి వెళ్లి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. మండల కేంద్రంలో సూపర్ సర్పంచ్ గెంజి మోదినాయుడు, మేడివాడలో డిప్యూటీ తాసిల్దార్ జి అప్పలనాయుడు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యాధికారి శ్రీనివాస్, సురేఖ పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. హెల్త్ సూపర్వైజర్లు పి రామారావు కె. సత్యనారాయణలు పల్స్ పోలియో సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో గైనిక్ వార్డును సందర్శించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్. కేవలం మందు కాదు పిల్లల భవిష్యత్తుకు భద్రత ఆరోగ్యానికి భరోసా, అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లల వరకు పోలియో చుక్కలను తప్పక వేయించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం ప్రభుత్వాసుపత్రిలో గైనిక్ వార్డును సందర్శించిన కొణతాల మాట్లాడుతూ పోలియో రహిత భారత మన లక్ష్యం మన అందరి బాధ్యత అంటూ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత మరియు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ప్రతి ఒక్కరూ వారి పిల్లలకు వేయించారని ఎమ్మెల్యే కొణతాల సూచించారు.అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ లో పల్స్ పోలియోకార్యక్రమానికి విచ్చేసి పల్స్ పోలియో చుక్కలు పసిపిల్లలకు వేశారు .మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో డిఎండీహెచ్వో, హాస్పిటల్ సూపరిడెంట్, డాక్టర్లు, హాస్పిటల్ లో అభివృద్ధి కమిటీ, నర్సులు పాల్గొన్నారు.



# పాడేరులో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

**– పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**



**పాడేరు, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** నవరత్నాల స ృష్టికర్త ప్రజా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన జన్మదిన వేడుకల్లో భాగంగా పాడేరు శాసన సభ్యులు వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణి మాజీ ఎమ్మెల్యే సభ్యురాలు ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మరియు నాయకులు అందరు పాల్గొని ముందుగా ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ.శ్రీ.శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి, బాల సధనం ఆశ్రమంలో విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకుని విద్యార్థులు జగనన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులతో కలిసి ఘనంగా కేక్ కటింగ్ చేసి మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలించి ఆంధ్రా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి మంచి పరిపాలన అందించారు, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు, మళ్లీ రాష్ట్ర ప్రజలు ఆశీసులతో దేవుడు దయతో మళ్లీ రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ఉండాలని ఆ దేవుణి? కోరుకుంటూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు,నాయకులు చెట్టి వినయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా,జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు లోచలీ వర ప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి సర్పంచులు : చిట్టిబాబు, వనుగు బసవన్న దొరా గొల్లోరి నీలకంఠం సోమెలి లక్ష్మణ రావు, నాయకులు కోడా సుశీల, డిపి రాంబాబు, మండల యువజన అధ్యక్షులు గల్లెలి లింగమూర్తి, ఎంపీటీసీలు లకే రామక ృష? పాత్రుడు, గిడ్డి విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ వంతాల నాగరాజు, మినుముల కన్నపాత్రుడు, నాయకులు కిల్లు కోటిబాబు, లకే రత్నాబాయి, భూర మహేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు




**డుంబ్రిగుడ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని వైసీపీ మండల అధ్యక్షుడు పరశురాం ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా వైసీపీ మండల నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం ఆయన చేసిన సేవలు పై పలువురు మండల నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు రగ్గులు పంపిణీ



**అరకులోయ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** చలిగాలులతో బాధపడుతున్న గిరిజనులకు సీతమ్మధార అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సహకారంతో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి,అరకులోయ మండలాలకు చెందిన ఆదివాసులకు ఖరీదైన 500 రగ్గులను అందజేశారు. అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన తురాయిగుడ, కరాయిగుడ గ్రామాల్లో రగ్గులు పంపిణీ చేసినట్లు అల్లూరి వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ప్రభాకర రావు విలేకరులకు తెలిపారు.చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీలకు రగ్గులు అందజేసిన వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులను ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ అభినందించారు.ఈ సందరరేగా బాలదేవ్ మాట్లాడుతూ ఈ చలి పులి సీజన్లో గజగజ వణుకుతున్న గిరిజనుల ఇబ్బందులను ద ృష్టిలో పెట్టుకొని అల్లూరి వాకర్స్ అసోసియేషన్ మరింత మందికి రగ్గులు పంపిణీ చేసే సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాంతారావు, మాజీ సర్పంచ్ పితంబర్, ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు జగన్నాధం, రామారావు, ముకుందు, కొండలరావు, మొద్దు, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో పల్స్ పోలియో విజయవంతం



**అరకులోయ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సబ్ సెంటర్లు,ఆర్టీసీ బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు, పాఠశాల భవనాలు,ప్రధాన పర్యాటక కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల వద్ద ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేశారు.పోలియో చుక్కల కేంద్రాల వద్ద చిన్నారుల కోసం సిద్ధం చేసిన డోసులను వైద్య సిబ్బంది పిల్లలకు వేసి ప్రభుత్వ లక్ష్యానికి చేరుకున్నారు.ఐదేళ్ల లోపు వయస్సున్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కల మందు వేసి మండలంలో తొలి రోజు పల్స్ పోలియో కార్యక్రమాన్ని సంపూర?ంగా జయప్రదం చేశారు.పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభం రోజు పోలియో మందు వేసుకోనటువంటి చిన్నారులకు వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి చుక్కల మందు వేస్తారని వైద్య అధికారులు విలేకరులకు తెలిపారు.ఈనెల 22,23వ తేదీల్లో వరుసగా రెండు రోజులపాటు మండలంలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో పిల్లలకు పోలియో చుక్కల మందు వేసి శతశాతం పూర్తి చేస్తామన్నారు.ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు వైద్యులు చెప్పారు. మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ఎండపల్లివలస అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ కార్యనిర్వాహక సభ్యుడు కిల్లో.సాయిరాం పిల్లలకు పోలియో మందు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర పలు చోట్ల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పల్స్ పోలియో పై అవగాహన కల్పించడంతో స్వఛరేదంగా తల్లిదండ్రులు, బంధువులు వారి వారి పిల్లలకు పోలియో బూతుల వద్దకు తీసుకువచ్చి చుక్కల మందు వేయించడం కనిపించింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శెట్టి. బాబురావు,చినలబుడు పంచాయతీ మాజీ సర్పంచ్ వంతల.పూర?,ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఏఎన్ఎం ద్రౌపతి,ఆశ కార్యకర్త నాగమణి,అంగన్వాడీ కార్యకర్త కె.కనక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**రావికమతం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కంచిపాటి జగన్నాధ రావు ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలి లలో కేక్ కట్ చేసి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మండలంలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు అభిమానులకు క్రియాశీలక కార్యకర్తలు అండగా ఉండాలని సూచించారు. అధికార పార్టీ దాడులను సమర్థవంతంగా ఎదుర్కొని కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, సీనియర్ నాయకులు ముక్కా మహాలక్ష్మి నాయుడు, గుడ్డిప సర్పంచ్ గుమ్మాల గణేశ్వరరావు, మండల పరిధి వైస్ ఎంపీపీ భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ లకు సీఐ సతీష్ కౌన్సెలింగ్..

**– సత్ప్రవర్తన తో నడుచుకోవాలి – హద్దు దాటితే అరదండలు తప్పవు – రౌడీషీటర్ల కు కౌన్సెలింగ్ ఇచ్చిన పెందుర్తి పోలీసులు**



**పెందుర్తి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆదివారం రౌడీ షీటర్ల కు కౌన్సిలింగ్ నిర్వహించారు. మంచి పౌరులుగా మారాలని, సామాజిక శాంతి భద్రతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని రౌడీ షీటర్ల కు సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారిని నిరంతరం పర్యవేక్షణలో ఉంచుతున్నామనే విషయాన్ని స్పష్టం చేశారు. అలాగే,ప్రతీ ఒక్కరూ సమాజంలో ఆదర్శప్రాయమైన ప్రవర్తనతో ఉండి, కుటుంబ అభివృద్ధికి, సమాజానికి మేలు జరిగే దిశగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. తప్పుదొరుకులు అనుసరించి, తమ జీవితం పాడు చేసుకోవడం కంటే, సత్పథంలో నడిచి, స్వయం అభివృద్ధి సాధించుకోవడమే గొప్పదని సూచించారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకే నిలబడుతుందని, మార్పు చూపించడానికి ముందడుగు వేసిన వారికి ప్రోత్సాహం ఉంటుందని, కానీ అనుచితంగా ప్రవర్తించిన వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.ఎవరైనా హద్దు మీరితే మళ్ళీ అరదండలు తప్పవని హెచ్చరించారు.

# ఎం.అలమండ గ్రామాన్ని అభివృద్ధిలో నడిపిస్తా

- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి
- రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన
- ఎర్రవానిపాలెంలో రక్షిత మంచినీటి పథకం ప్రారంభం





**దేవరాపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం. అలమండ గ్రామాన్ని అన్ని విధాల అభివ ృద్ధిలో నడిపిస్తానని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. గ్రామ ప్రధాన రహదారి గత కొన్నేళ్లుగా అధ్వానంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే బండారు వేచలం-వారాడ రూ.3 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఈ రహదారి నిర్మాణ పనులకు ఆదివారం గ్రామంలో శంకుస్థాపన నిర్వహించారు. దీంతోపాటు గ్రామ శివారు ఎర్రవానిపాలెంలో జలజీవన్ మిషన్ ద్వారా 25 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం పాత సినిమా హాల్ వద్ద మాజీ జెడ్పిటిసి, రైవాడ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్ర త్రు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో జరుగుతున్న అభివ ృద్ధి పనులకు పార్టీలకతీతంగా ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామంలో ఉన్న కోనేరును పరిశుభ్రంగా తీర్చిదిద్ది స్థానికులకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. మిల్లర్లు రైతు నుంచి కొనుగోలు చేసిన ధాన్యం తగ్గించి మోసగించవద్దని, అలా చేస్తే సహించబోమని ఎమ్మెల్యే ఈ సందరరేగా హెచ్చరించారు. వెలుగు ద్వారా అదే గ్రామానికి చెందిన కాళ్ల ప్రసాద్ భార్య దేవికి మంజూరైన బోలోరా వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోతల పాత్రునాయుడు, అచ్చియ్యమ్మ దంపతులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, కూటమి నాయకులు గొర్లె సన్యాసినాయుడు, గొర్లె గోవింద, శరఖాన సూర్యనారాయణ, రెడ్డి బలరాం, ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు, సోమిరెడ్డి గోవింద, చల్ల నానాజీ, గుల్లిపల్లి మురళి, కాళ్ల ప్రసాద్, కడిమి నాగేశ్వరరావు, అల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షులు తాతయ్య బాబు నియామకం పట్ల హర్షం



**మునగపాక, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బత్తుల తాతయ్య బాబును నియమించడం పట్ల ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, ఐటి శాఖామంత్రి నారా లోకేష్ కి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహానరసింగరావు, హర్షం వెలిబుచ్చారు, రానున్న స్థానిక ఎన్నికల్లో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబు ఆధ్వర్యంలో అత్యధిక మెజార్టీ స్థానాలు గెలిపిస్తారని అన్నారు, సూపర్ ఫిక్స్ పథకాలు అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం ద్వారా అత్యధిక స్థానాలు సాధించి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నీ ఎలా గెలిపించుకున్నాము, అలాగే మండలంలో, నియోజకవర్గంలో, జిల్లాలో, అత్యధిక స్థానాలు గెలిచి తీరుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, యూనిట్ ఇంచార్జ్ ఆడారి జగన్నాధరావు, ఉప సర్పంచ్ గోసాల గోవిందా, కాలువ సంగం చైర్మన్ ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు, ఉమ్మలాడ టిడిపి నాయకులు సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లి రాజు, శిలపర శెట్టి ఆది,మొల్లేటి శివాజీ, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో ఒత్తిడిని జయించేందుకు ధ్యానమే శరణ్యం

- పాఠశాలల్లో ధ్యాన తరగతుల ఏర్పాటుకు కృషి చేస్తా
: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు





**నర్సీపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రస్తుత యాంత్రిక జీవనంలో ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు ప్రతి ఒక్కరూ తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, దీనిని జయించడానికి ధ్యానం ఒక్కటే సరైన మార్గమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు పేర్కొన్నారు. ఆదివారం నర్సీపట్నంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 'హార్ట్‌ఫుల్‌నెస్' సంస్థ ఆధ్వర్యంలో గౌరవ స్పీకర్ గారు నిర్వహించిన 'ప్రపంచ ధ్యాన దినోత్సవం' సందరరేగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ.. చిన్న పిల్లల నుండి వ ృద్ధుల వరకు, గ ృహిణుల నుండి ఉద్యోగస్తుల వరకు అందరూ ఏదో ఒక ఒత్తిడితో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒత్తిడి కారణంగా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. మన భారతీయ సంస్క ృతిలో భాగమైన యోగా, ధ్యానం నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయని, ప్రధాని మోదీ గారు యోగాను ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తుచేశారు. పిల్లలపై తల్లిదండ్రులు తమ ఆశలను బలవంతంగా రుద్దవద్దని స్పీకర్ హితవు పలికారు. పిల్లలకు ఏ రంగంలో ఆసక్తి ఉందో గమనించి, వారిని ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. "ఇంజనీర్ కావాలా, డాక్టర్ కావాలా అని ఒత్తిడి చేయకండి.. వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించండి" అని కోరారు. విద్యార్థులు రోజుకు కనీసం 15 నిమిషాలు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని తెలిపారు. నియోజకవర్గంలోని పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి, విద్యార్థులకు నిపుణుల ద్వారా ధ్యాన తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మనసులో మార్పు వస్తే సమాజంలో మార్పు వస్తుందని, తద్వారా ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రీజినల్ ఫెసిలిటేటర్ గోపాల్ మాచాని ధ్యానం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి జడ్పిటిసి రమణమ్మ , ఇతర కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అధిక సంఖ్యలో విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# 1975-76 పదవ తరగతి బ్యాచ్

: గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**మునగపాక, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రసిద్ది చెందిన ముసిలితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం మునగపాక జెడ్పీ హైస్కూల్ (1975-76 పదవ తరగతి బ్యాచ్ ) పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. పదవ తరగతి చదువుకొని ఏబై వసంతాలైన సందర్బంగా (గోల్డెన్ జూబ్లీ) వేడుకలు జరిపారు. వ ృత్తి, వ్యాపార రీత్యా, కుటుంబ నేపథ్యంలో వేర్వేరు ప్రాంతాలలో స్థిరపడిన వారందరూ ఒకచోటకు చేరిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయ పలకరింపు జరుపుకున్నారు. కరచలనం చేసుకుంటూ కష్ట సుఖాలతో పాటు బాగోగులు అడిగి తెలుసుకొవడం జరిగింది. అంతేకాదు అనాటి స్కూల్ లో చదువుకున్న జ్ఞాపకాలు, గడచిన రోజులు గుర్తుకు తెచ్చుకొని ఉల్లాసంగా గడిపారు. ఈ ఏడాది పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలవడంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో పెంటకోట జోగినాయుడు,జి. వరహాలరాజు, ఎస్.సత్యనారాయణ, కె. కూర్మారావు, వై. సుబ్రహ్మణ్యం,పాల్గొన్నారు, అలాగే 1991 92 బ్యాచ్ విద్యార్థులు ఇక్కడే పిక్నిక్ ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, పెంటకోట ఉమేష్, పీల నాగ సూర్య అప్పారావు, అలాగే 1999 -2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు సిల్వర్ జూబ్లీ సందరరేగా మునగపాక హైస్కూల్లోనే పూర్వపు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు, ఈ కార్యక్రమంలో దాడి అరుణ్ కుమార్ , బుద్ధ వీరు నాయుడు, కస్పా శ్రీను, బొడ్డేడ బుజ్జి, పిల్ల జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మునగపాకలో పోలియో చుక్కలు



**మునగపాక, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో ఆదివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ ఎన్ విమలగిరి పర్యవేక్షణలో మండలం మొత్తం సుమారు 2467 మంది పిల్లలకు పోలియో చుక్కల వేసామని అన్నారు, అన్ని గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, అంగన్వాడి కేంద్రాలలో, ప్రతి చంటి పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేసి, ప్రపంచవ్యాప్తంగా పోలియోను వ్యాధిని నిర్మూలించాలనే కంకణంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు, మారుమూల ఇటుకంబట్టిలో సైతం పిల్లల దగ్గరకు వెళ్లి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పోలియో చుక్కలు వేశారు, ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఆర్ దేవకాంత, సూపర్వైజర్ ఎం నాగేశ్వరరావు, పి హెచ్ ఎన్ జి అనురాధ, ఎం ఎల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, పాల్గొన్నారు

## రాజయ్యపేట మత్స్యకారుల సమస్యలపై సానుకూల స్పందన

- సీఎం చంద్రబాబు నాయుడు హామీ

- హోం మంత్రి అనిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాజయ్యపేట గ్రామస్తులు



నక్కపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: రాజయ్యపేట మత్స్యకారులకు రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో సమావేశం ఏర్పాటు చేసారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా తాళ్లపాలెం సమీపంలోని ఉగ్గినపాలెం వద్ద హోం మంత్రి అనిత సారథ్యంలో రాజయ్యపేట మత్స్యకారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మత్స్యకారులు తమ సమస్యలను ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువెళ్లగా, సీఎం చంద్రబాబు నాయుడు గారు వాటిపై సానుకూలంగా స్పందించారు. మత్స్యకారులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారి డిమాండ్లన్నింటినీ నెరవేర్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజయ్యపేట గ్రామంలో జెట్టీ ఏర్పాటు చేస్తామని, హాస్పిటల్, హాస్టల్ నిర్మాణాల చేపడతామని స్పష్టం చేయడమే కాకుండా మత్స్యకారుల జీవన విధానానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ పట్ల రాజయ్యపేట మత్స్యకారులు సంత ృప్తి వ్యక్తం చేశారు. అలాగే హోం మంత్రి వంగలపూడి అనిత గారు కూడా రాజయ్యపేట మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో, ఈరోజు రాజయ్యపేట మత్స్యకారులు తమ దీక్షా శిబిరం వద్ద ఏర్పాటు చేసిన టెంట్‌ను శాశ్వతంగా తొలగించారు. హామీ ఇచ్చిన విధంగా మాట నిలబెట్టుకున్న హోం మంత్రి అనిత కు రాజయ్యపేట మత్స్యకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పోలియో దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రజనీ ఎన్ ఈ ఆర్



రణస్థలం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రణస్థలం మండలం బంటుపల్లి గ్రామంలో నిర్వహించిన పోలియో నివారణ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి రజనీ ఎన్‌ఈఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు స్థానిక హెల్త్ డిపార్ట్మెంట్‌కు చెందిన సంబంధిత అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సబ్బవరంలో పల్స్ పోలియో కేంద్రాన్ని పరిశీలించిన డీఈఓ



అనకాపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: జిల్లా విద్యాశాఖధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఆదివారం సబ్బవరం మండలం వెదుళ్లనరవ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించ బడుచున్న పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



అనకాపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: ఎన్. టి. ఆర్. జిల్లా ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రం లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.

## ఒంద్రుజోలలో 25 నుండి క్రికెట్ టోర్నమెంట్

- ఎంపిహెచ్ దవలపర్స్ అధినేత బామిడి రాజు తల్లి జ్ఞాపకార్థం ఏర్పాటు

- క్రీడల్లో గ్రామీణ యువతకు ప్రాధాన్యత కోసమే క్రికెట్ టోర్నమెంట్



కొత్తూరు, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామంలో సామాజిక వేత్త ఎంపిహెచ్ దవలపర్స్ అధినేత బామిడి రాజు మాతృమూర్తి స్వర్గీయ సుశీల జ్ఞాపకార్థం భారీ ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినట్లు హనుమాన్ యువజన సంఘం ప్రతినిధులు వెల్లడించారు. గ్రామీణ యువతకు క్రీడలలో ప్రోత్సాహం కల్పించేందుకు ఎంపిహెచ్ దవలపర్స్ అధినేత ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేశారని యూత్ సభ్యులు వెల్లడించారు. ఈ నెల 25 నుండి బామిడి సుశీల స్మారక టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గ్రామానికి చెందిన హనుమాన్ యూత్ ప్రతినిధులు తెలియజేశారు. ఈ స్మారక టోర్నీ లో జిల్లా వ్యాప్తంగా యాభై టీం లు తలపడ నున్నాయి. టోర్నమెంట్ విజేతలకి మొదటి బహుమతి 30 వేలు ద్వితీయ బహుమతి 20 వేలు, తృతీయ బహుమతి క్రింద 10 వేల రూపాయలు నగదు అందజేస్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఎంపిహెచ్ దవలపర్స్ అధినేత బామిడి రాజు పేద ప్రజలు కోసం సామాజిక కార్య క్రమాలు చేపట్టడం కాకుండా గ్రామీణ యువతకు క్రీడల్లో ప్రోత్సాహం కోసం ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం గమనార్హం.

## చిన్నారుల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలే బలం

- ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్‌ఈఆర్



రణస్థలం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: ఓ జె ఆర్ పురం పోలీస్ సర్కిల్ ఆఫీస్ వద్ద నిర్వహించిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలను వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్‌ఈఆర్ మాట్లాడుతూ నిండైన జీవితానికి రెండు చుక్కలే బలమన్నారు. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పేర్కొన్నారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో రావాడ వైద్యశాఖ సిబ్బంది, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు




అరకులోయ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ,పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద గల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఉత్సాహంగా జగన్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడు జగన్ కు శుభాకాంక్షలు తెలిపారు. జగన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శాసనమండలి సభ్యుడు డాక్టర్ కుంభా.రవిబాబుతో కలిసి ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగం మహిళలకు చీరలు, పురుషులకు దుస్తులు పంపిణీ చేశారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముస్తాబు చేసి,ఆ పరిసర ప్రాంతాలను ఫ్లెక్సీలతో నింపి, జననేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ జననేత జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందన్నారు.మాజీ ముఖ్యమంత్రి,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాబోయే 2029 ఎన్నికల్లో మళ్లీ గెలిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షిస్తూ, మనస్ఫూర్తిగా ఆ దేవుడిని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా. రవిబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న జననేత జగన్మోహన్ రెడ్డి కు రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం ఆలోచిస్తున్నా మాజీ ముఖ్యమంత్రి జగన్ కు మరో మారు సీఎం గా అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకువెళ్తారని ఆయన చెప్పారు.కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజలు ఎండగట్టాలని,హామీలు నెరవేర్చని నాయకులను ఓటర్లు నిలదీయాలని డాక్టర్ కుంభా. రవిబాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం. చాణక్య, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి.చిన్నారావు, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి. అప్పాలు,వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి. అశోక్, అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవి ప్రసాద్, అనంతగిరి, అరకులోయ,డుంబ్రిగుడ, హుకుంపేట,పెదబయలు, ముంచంగి పుట్టు మండల పార్టీ అధ్యక్షులు కొర్రా. సూర్యనారాయణ, స్వాభి. రామ్మూర్తి,పాంగి. పరశురాం, పాంగి. అనిల్, చంద్రబాబు,పెదబుడు ఎంపీటీసీ దురియా. ఆనంద్ కుమార్, మాజీ వైస్ సర్పంచ్ పల్లాసింగి.విజయ్ కుమార్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ భూషణ్, నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ఎస్.కొండబాబు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు ,సర్పంచులు ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్టి కాలనీలో పల్స్ పోలియో



అనకాపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: జాతీయ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా పిసినికాడ పంచాయతీ శివారు బిఆర్టి కాలనీలోగల విలేజ్ క్లీనిక్ హాస్పిటల్ నందు ఆదివారం ఐదేళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కసింకోట పీహెచ్సీ డాక్టర్ తిరుపతి రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి లిఖిత, హెల్త్ అసిస్టెంట్ గుప్త, ఆశా కార్యకర్త మల్ల రమ్య, అంగన్వాడీ టీచర్ శ్యామల, భారతి పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు...

**- మేజర్ పంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమం..**



**నరసన్నపేట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ బూరల్లి శంకర్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదంతో ప్రతి తల్లి తమ బిడ్డలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఆరోగ్య సిబ్బందికి సహకరిస్తూ పోలియో రహిత సమాజానికి కారకులు కావాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎంపీటీసీ సభ్యులు వైశ్య రాజు కేశవరాజు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. భవానిపురం అంగన్వాడి కేంద్రం వద్ద పోలియో చుక్కల కార్యక్రమంలో టిడిపి నాయకులు నేతింటి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. సంతపేట పాఠశాల ఆవరణలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కింజరాపు రామారావు పాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, వైద్య సిబ్బందికి తల్లిదండ్రులు సహకరించాలని, 0 నుండి 5 ఏళ్ల వరకు ఉన్న చిన్నారులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలియో చుక్కలు పిల్లల నిండు జీవితానికి భరోసాగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు..

# మొదలైన క్రిస్మస్ వేడుకలు...

**- అంధులకు నిత్యవసర సరుకులు అందజేత..**



**నరసన్నపేట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం ప్రశాంతి నగర్ లోని జియోన్ ప్రేయర్ హౌస్ నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. అంధులకు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా బ్లైండ్ పీపుల్ ఆర్కెస్ట్రా చర్చ్ ఆవరణలో నిర్వహించారు. పుట్టుకతో అంధులుగా ఉన్న వీరందరికీ దైవ సేవకులు జి మనోహర్ చేతుల మీదగా నిత్యవసర సరుకుల సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- దువ్వాడ అభిమానులు చేతులు మీదగా పండ్లు పంపిణీ**




**టెక్కలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మాజీ రాష్ట్ర వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు మండలంలోని స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణంలో మరియు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముందుగా పార్టీ కార్యాలయంలో జై జగనన్న అంటూ కేక్ కట్ చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సిగిలిపల్లి మదన్ కుమార్

**- ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ**

**- సిగిలిపల్లి మదన్ కుమార్**

**- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ**



**నరసన్నపేట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఒంగోలులో నిర్వహించిన 44వ రాష్ట్ర మహాసభ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం తొలిసూరుపల్లి గ్రామం కు చెందిన సిగిలిపల్లి మదన్ కుమార్ ఎన్నికైనట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిగిలిపల్లి మదన్ కుమార్ మాట్లాడుతూ క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణం అంటూ రొమ్ము విరిచి గర్జన చేస్తూ నిరంతరం భరతమాత రక్షణ కోసం భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదాలతో విద్యార్థుల మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ జ్ఞానం శీలం ఏకత ప్రత్యేకతలుగా కలిగి ఎంతోమంది సాధారణ విద్యార్థులను సేవా సంఘర్షణ సంస్కారవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్,ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, అలాంటి గొప్ప విద్యాసంస్థలో పనిచేస్తున్నందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈయన గతంలో టెక్కలి మండల కన్వీనర్ గా, శ్రీకాకుళం ఎస్ఎఫ్ డి జిల్లా కన్వీనర్ గా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. మరొకసారి ఇప్పుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.మదన్ కుమార్ ఎంపిక పట్ల ప్రజా ప్రతినిధులు,విద్యార్థి సంఘం నాయకులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# 0–5 వయసు గల పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి

**- శాసన సభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** 0–5 వయసు లోపు గల పిల్లలందరూ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేసుకొని పోలియోను తరిమి కొట్టాలని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం కలెక్టర్ ఆఫీసు దగ్గర గల వాంబే కాలనీలో పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పిల్లలకు పోలియో చుక్కలను శత శాతం పూర్తి అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలియో చుక్కల రాష్ట్ర పరిశీలకులు బి. మీనాక్షి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రాందాసు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అనిత మున్సిపల్ కమిషనర్ పి వి వి పి ప్రసాదరావు, ఐసిడిఎస్ పిడి విమల,తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే మామిడి

**కొత్తూరు, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం ఒండ్రుజోల ఈ నెల 25 న నిర్వహించే బామిడి సుశీల స్మారక క్రికెట్ టోర్నీ పోస్టర్ ను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదివారం తన క్యాంపు కార్యాలయం లో ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం శుభపరిమానమని అన్నారు.ఈ, కార్యక్రమం లో కొత్తూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసీ వర ప్రసాదరావు కోయిలాపు శ్రీనివాసరావు, శ్యామ్ ఒండ్రుజోల గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండు పోలియో చుక్కలు జీవితానికే రక్ష

**- చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న బిజెపి నాయకులు**



**టెక్కలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** చిన్నారులకు పల్స్ పోలియో రెండు చుక్కలు జీవితానికే రక్ష అని బిజెపి మండల అధ్యక్షుడు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీలో ఉన్న పోలియో కేంద్రలు ను ఆయన మరియు బీజేపీ నేతలుతో కలిసి పరిశీలించారు. చిన్నారులకు ఆయన చేతులు మీదుగా పోలియో చుక్కలను వేయించి మాట్లాడుతూ మాట్లాడుతూ 0ు5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా చుక్కలు వేయించవలసిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. తల్లిదండ్రులకు పోలియో నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుకూరు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి గుణ మీనా కుమార్ ల,జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిసి బాబూరావు, పిట్ట రామ్మోహన్ రావు, పోతూజు నాగేంద్ర,అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో రక్షణ కవచం

**- పూడివలసలో చుక్కలు వేసిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్**

**- జిల్లాలో 1.55 లక్షల మంది లక్ష్యం.. మూడు రోజుల పాటు కార్యక్రమం**



**ఎచ్చెర్ల/శ్రీకాకుళం, డిసెంబరు 21, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులను పోలియో రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఎచ్చెర్ల మండలం పూడివలస గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 1,55,876 మంది చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, తొలిరోజు బూత్‌ల ద్వారా శత శాతం లక్ష్యాన్ని పూర్తి చేయడానికి కృషి చేస్తారని, ఏదైనా కారణాల వలన వేసుకొని పిల్లలకు సోమ, మంగళవారాల్లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేస్తారని వివరించారు. జిల్లాలో మొత్తం 1, 252 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రయాణాల్లో ఉన్న వారి కోసం బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 40 ట్రాన్సిట్ బూత్‌లు, మారుమూల ప్రాంతాల కోసం 84 మొబైల్ బృందాలను రంగంలోకి దించామని తెలిపారు. హైరిస్క్ ప్రాంతాల్లోని 6,732 మంది పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించామని, మొత్తం 7,430 మంది సిబ్బంది ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి జిల్లాను పోలియో రహితంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రాందాసు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కె.అనిత తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మండలం జంపిన గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గట్రెడ్డి శివాజీ



**వి మాడుగుల, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో జంపిన గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో మాడుగుల మండల జనసేన పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు దగ్గరుండి పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన చర్చలు-ముగిసిన ఉద్యమం



**నక్కపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలం రాజయ్య పేటలో మత్స్యకారులు చర్చలు సఫలం అవ్వటంతోటి మత్స్యకారులు ఉద్యమం ముగించారు.ఆదివారంబల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేకంగా ఏర్పాటు చెసిన టెంట్ తొలగించారు. గ్రామంలో 70 రోజులపాటు మత్స్యకారులు ఆందోళన చేశారు. సీఎంతో సమావేశానికి ముందు ఆందోళన విరమించారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయమని తాళ్లపాలెంలో సీఎం వారికి హామీ ఇచ్చారు. ఆదివారం డిఎస్పి శ్రీనివాసరావు రాజయ్యపేట గ్రామానికి వచ్చి మత్స్యకారుల డిమాండ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.చర్చలు సపలం చేయాటానికి హెూమం మంత్రి అనితమ్మ ఎంత గానో క ృషి చెసారాని,కమిటి ఏర్పాటు చేసించటంలో జిల్లాఅధికారులు,మండల అధికారులు చోరవ చూపారని మత్స్యకారులు తేలిపారు.

## స్వయంగా పల్స్ పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, డీసంబర్ 21, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వయంగా పాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంతో పాటు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఇనిషియేటివ్ ద్వారా స్థానికుల్లో ఆరోగ్య సేవల పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్స్ నాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలపై సంగం దృష్టి సారించాలి

### - రాజపుత్ర సమాజ్ సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు




**అచ్చుతాపురం, డీసంబర్ 21, మేజర్‌న్యూస్:** రాజపుత్ర సమాజ్ సేవా కార్యక్రమాలపై ద ృష్టి సారించి విద్యా. ఉపాధి వైద్య సదుపాయాలకు పెద్దపీట వేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సూచించారు అచ్యుతాపురం మండలం కొండకర్ల సమీపంలో ఆదివారం అనకాపల్లి రాజపుత్ర సమాజ్ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రఘురాజు మాట్లాడుతూ క్షత్రియల్లో చాలామంది పేదవారు ఉన్నారన్నారు వారికి విద్య ఉపాధి వైద్య సదుపాయాలు కల్పించి వారిని ఆదుకోవాలని అన్నారు మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు మాట్లాడుతూ తన విద్యాసంస్థల్లో క్షత్రియులైన పేద విద్యార్థులకు భారీ రాయితీపై చదువుకునే కల్పిస్తామన్నారు. తమ ఆసుపత్రులలో 90 శాతం తాము భరించి ఉచితంగా గుండె ఆపరేషన్లు వంటి వైద్యం చేయిస్తామన్నారు మాజీ ఎమ్మెల్యే ఉప్పలపాటి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 90 మంది ఎంపీలు క్షత్రియులు ఉన్నారన్నారు.. విశాఖ ఎమ్మెల్యే పి విషు?కుమార్ రాజు మాట్లాడుతూ సంఘం అభివ ృద్ధికి తమ వంతు సాయం అందిస్తా అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ పి సూర్యనారాయణ రాజు పాకలపాటి రఘువర్మ మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు సంఘం ఉద్దేశించి ప్రసంగించారు పెదబాబు ఎస్ సూర్యనారాయణ రాజులు ఫెడరేషన్ తరఫున చేస్తున్న అభ్యర్థి కార్యక్రమాలు వివరించారు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనకాపల్లి సంఘం అధ్యక్షులు దంతులూరు దిలీప్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని క్షత్రియ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోబో మ్యాథ్ వర్క్షాప్కు విశేష స్పందన

### - ఏఐ, ఐఓటీ, ఆగుమెంటెడ్ రియాలిటీతో విద్యార్థుల్లో కొత్త ఆలోచనల వికాసం



**అచ్యుతాపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రఖ్యాత స్టెం రోబో సంస్థ ఆధ్వర్యంలో ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన రోబోమ్యాథ్ వర్క్షాప్ మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వర్క్షాపు హాజరైన విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై తమకున్న సందేహాలను నివ ృత్తి చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావ్ తెలిపారు. ఈ సందరరేగా మాట్లాడుతూ ఆగుమెంటెడ్ రియాలిటీ, ఆర్డునో సాఫ్ట్వేర్ వినియోగంతో రూపొందించే ఐఓటీ ఆధారిత వ్యవసాయ అనువర్తనాలు, మెడికల్ కోడింగ్, అలాగే విపత్తులను ముందుగానే సూచించే క ృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత వ్యవస్థలపై విద్యార్థులతో ప్రత్యక్ష ప్రయోగాలు చేయించామన్నారు. దీని విద్యార్థుల్లో సాంకేతిక అవగాహనతో పాటు స ృజనాత్మకత, తార్కిక ఆలోచన మరింత ద్వారా పెరిగిందన్నారు. ఈ వర్క్షాప్లో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులతో పాటు ప్రశాంతి పాలిటెక్నిక్, ప్రశాంతి బటీఐ, ప్రశాంతి జూనియర్ కాలేజ్ సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు. ఆధునిక సాంకేతికతను విద్యతో మేళవించిన ఈ కార్యక్రమం భవిష్యత్ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం చేసేలా నిలిచిందని ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ అభిప్రాయపడ్డారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### వైద్యులు లిఖిత, శ్రావ్య



**అచ్యుతాపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా ముందుకు రావాలని వైద్యులు లిఖిత, శ్రావ్య పిలుపునిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ పోలియో వ్యాధికి శాశ్వత నివారణ టీకాలే అని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. తల్లిదండ్రుల సహ కారంతోనే పోలియో రహిత సమాజాన్ని నిర్మించగలుగుతాం” అని తెలిపారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, వాటివల్ల ఎలాంటి దుష్ప్ర భావాలు ఉండవని వైద్యులు స్పష్టం చేశారు. గతంలో దేశంలో పోలియో కేసులు ఎక్కువగా ఉండేవని, నిరంతర టీకా కార్యక్రమాల వల్లే నేడు పోలియో నిర్మూలన సాధ్యమైందని గుర్తు చేశారు. అయినప్పటికీ అప్రమత్తత అవసరమని, ప్రతి రౌండ్లోనూ చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, లంబా అప్పలకొండ ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, పాల్గొని ఇంటింటా తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లల భవిష్యత్తును రక్షించుకోవాలని వైద్యులు కోరారు.

## డి గొటి వాడ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం



**వి మాడుగుల, డీసంబర్ 21, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం లో డి గొటి వాడ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోకాడ అప్పలనాయుడు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం 5 సంవత్సరాలు లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు దగ్గర ఉండి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు కార్యక్రమంలో అంగన్వాడి ఏఎన్ఎం టీచర్స్ ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శేషతల్ప వాహనం పై ఉత్సవ మూర్తులు



**నక్కపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలం లో ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారిని శేషతల్ప వాహనం పై ఉరేగించేవారు.ఆదివారం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులను శేషతల్ప వాహనం పైన గోదాదేవి అమ్మవారిని పల్లకీలోనూ అధిష్టింపజేసి స్వామివారి మాడవీధులలో తిరువీధి సేవ నిర్వహిం చారు.ఆ లయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు,ఆ లయ శిబ్బంధి పోల్గొన్నారు.

# కణమాం గ్రామములో వైభవంగా క్రిస్మస్ సంబరాలు



**ఆనందపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం, కణమాం గ్రామంలోని షాలోమ్ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు మిన్నంటాయి. చర్చి పాస్టర్ జి.ఎస్. ప్రశాంత్ కుమార్ మరియు సంఘ పెద్దల నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాల నుండి కులమతాలకు అతీతంగా సుమారు వెయ్యి మందికి పైగా ప్రజలు హాజరయ్యారు . ఈ సందర్భంగా పాస్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినం మానవాళికి శాంతి, సమాధానం మరియు ప్రేమానురాగాలను పంచుతుందని పేర్కొన్నారు. ముఖ్య వక్తగా విచ్చేసిన బ్రదర్ ఎల్విన్ బర్నబాస్ క్రీస్తు జన్మ ఉద్దేశ్యాన్ని వివరిస్తూ, తన జీవితంలో దేవుడు చేసిన మేళ్లను సాక్ష్యంగా పంచుకున్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ గెయిల్ ఇండియా జనరల్ మేనేజర్ ఎల్.ఎస్. రావు చర్చి యొక్క 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఆనందపురం సి.ఐ వాసు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి, క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు చిన్నారులు ప్రదర్శించినలు బైబిల్ నాటికలు, నృత్యాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. విద్యుత్ దీపాల అలంకరణ, క్రిస్మస్ ట్రీ మరియు క్రిస్మస్ తాత సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో

వేములవలస మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. నాగరాజు, భీమిలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర రాము, శొంఠ్యాం లెంక రాంబాబు, కణమాం ఎంపీటీసీ గొలగాని కృష్ణ, సర్పంచ్ ఆబోతు అప్పల రాము, పల్లా రమణ, ప్రముఖ నాయకులు పినిశెట్టి సింహాచలం నాయుడు, ఎర్ర అప్పలనాయుడు తదితర ముఖ్య నేతలు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరీసోదరులు పాల్గొన్నారు..

# జననేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ఆనందపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆనందపురం వైసీ వైసీపీ పార్టీ కార్యాలయంలో నాయకులు , వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ నీయులు శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు భీమిలి నియోజకవర్గం, ఇన్చార్జ్ విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వై.యస్.ఆర్.సీపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను ) ఆయన కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ఆదివారం కేకు కటింగ్ చేసి , సంబరాలు జరుపుకున్నారు . అనంతరం కార్యకర్తలు, నాయకులు సమక్షంలో తన అభిమాన నాయకుడుపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద ,బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం లో ముందు ఉండే దన్నారు . విద్యా , వైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉండేదన్నారు . ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలన అస్తవ్యస్థంగా ఉందన్నారు. అందువల్ల మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి పాలన కోసం ప్రజలు ఎంతో ఎదురు చూస్తున్నారని త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాటం చెపుతారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ పరిధిలో పార్టీ ఎస్ ఈ సి



మెంబర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండల మరియు డివిజన్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు ,కార్పొరేటర్లు. జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు స్థానిక ముఖ్య నాయకులు , ప్రజా ప్రతినిధులు , వైసిపి కార్య కర్తలు , చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు , వేలాది మంది ప్రజలు పాల్గొని తమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## డి ఆర్ ఏం "సండేస్ ఆన్ సైకిల్" ఫిట్ ఇండియా ఇనిషియేటివ్ కు నాయకత్వం



**విశాఖ ఎడర్యుకేషన్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** డి ఆర్ ఏం "సండేస్ ఆన్ సైకిల్" ఫిట్ ఇండియా ఇనిషియేటివ్ కు నాయకత్వం వహించారు. ఖేలో ఇండియా పథకం యొక్క ఫిట్ ఇండియా చొరవలో భాగంగా వాల్తేర్ డివిజన్ సైకిల్ ర్యాలీని ఆదివారం ఉదయం నిర్వహించింది, ఇది రోజువారీ జీవితంలో ఫిట్‌నెస్‌ను అనుసంధానించడం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఒక సంవత్సరం పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా, ఉద్యోగులు పౌరులలో క్రమం తప్పకుండా శారీరక శ్రమను ప్రోత్సహించ డానికి వాల్టెయిర్ డివిజన్ ఆదివారం "సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్ర మంలో అధికారులు, పిల్లలు, ప్రముఖ క్రీడాకారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11వ వార్డు బాలాజీ నగర్ బేతల్ చర్చ్ వద్ద విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సౌరద్యంలో 11వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగ రాజు,వి జ్యువలరీ మార్ట్ పార్టనర్ వైద్యం నారాయణో హరి నినాదంతో పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో "ఉచిత వైద్య శిబిరం"ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 263మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, ఉచిత వైద్య శిబిరం పెట్టినందుకు బాలాజీ నగర్ అన్నానగర్ గ్రామ ప్రజలు కేటరింగ్ రాజు ని అభినందించారు. ఈ వైద్య శిబిరం నకు ముఖ్య అతిథులుగ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ ముగడ రాజారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 11వార్డ్ ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, 12వ వార్డ్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, జనసేన పార్టీ అధ్యక్షులు సారిపల్లి రాము, రామదుగు విక్రమ్ బాబు , బిజెపి నాయకులు మదుపాడ సన్యాసిరావు ,టిడిపి11వ వార్డు సీనియర్ నాయకులు ఎం. కృష్ణంరాజు,మూది అప్పారావు,ఎస్.కె. కలిశా, లింగం సత్యనారాయణ, బోయి శ్రీను, పేపర్ నాయుడు, పచ్చిపాల శ్రీను, లింగబోతు అప్పారావు, ప్రేమ్ కుమార్, కిషోర్ కుమార్, కొల్లి ఎర్రాజీరావు, వార్డు జనసేన నాయకులు మూది నాగరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామానుజన్ 125వ జయంతి... జాతీయ గణిత దినోత్సవం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని డిసెంబర్ 22న ప్రతి సంవత్సరం జాతీయ గణిత దినోత్సవం భారతదేశంలో జరుపుకుంటున్నారు. ఈ దినోత్సవం సంఖ్యా సిద్ధాంతాన్ని మార్చిన మేధావిని గౌరవించడంతో పాటు పెరుగుతున్న డేటా-ఆధారిత ప్రపంచంలో తార్కిక ఆలోచన, ఆవిష్కరణ మరియు శాస్త్రీయ నైపుణ్యాన్ని స్వీకరించడానికి భవిష్యత్ తరాలను ప్రేరేపిస్తుంది. ప్రపంచంలో ఇప్పటివరకు తెలిసిన అత్యంత అసాధారణ గణిత మేధస్సులలో ఒకరైన శ్రీనివాస రామానుజన్ జన్మ దినోత్సవాన్ని స్మరించుకోవడానికి ఈ తేదీని ఎంచుకున్నారు. 2011లో భారత ప్రభుత్వం స్థాపించిన ఈ దినోత్సవం, రామానుజన్ అసమానమైన సహకారాలకు నివాళిగా నాగరికత, శాస్త్రం ఆధునిక సాంకేతికతను రూపొందించిన ఒక విభాగమైన గణితంతో భారతదేశం యొక్క లోతైన సంబంధాన్ని గుర్తుచేస్తుంది. రామానుజన్ 125వ జయంతి వేడుకల్లో భాగంగా, అప్పటి ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ డిసెంబర్ 26, 2011న మద్రాస్ విశ్వవిద్యాలయంలో ఈ ప్రకటన చేశారు. అదే సందర్భంలో, దేశవ్యాప్తంగా గణిత అభ్యాసం మరియు పరిశోధనలను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని సూచిస్తూ, 2012ని జాతీయ గణిత సంవత్సరంగా ప్రకటించారు. అప్పటి నుండి, జాతీయ గణిత దినోత్సవం దేశవ్యాప్తంగా విద్యా వేడుకగా పరిణామం చెందింది. పాఠశాలలు, కళాశాలలు విశ్వవిద్యాలయాలలో ఉపన్యాసాలు, పోటీలు, వర్క్‌షాప్‌లు, ప్రదర్శనలు మరియు ఔట్రీచ్ కార్యక్రమాల ద్వారా గుర్తించబడింది. భారతదేశం - గణితంతో పురాతన బంధం గణితం వేల సంవత్సరాలుగా భారతదేశ మేధో సంప్రదాయంలో ప్రధాన స్థానాన్ని ఆక్రమించింది. ఆధునిక యుగానికి చాలా కాలం ముందు, భారతీయ పండితులు సమకాలీన శాస్త్రం ఇంజనీరింగ్‌కు మద్దతు ఇచ్చే భావనలకు పునాదులు వేశారు. దశాంశ సంఖ్య వ్యవస్థ, సున్నా భావన ప్రతికూల సంఖ్యల అవగాహన భారతదేశంలో ఉద్భవించాయి, ఇవి మానవ ఆలోచనలో పరివర్తనాత్మక పురోగతులను సూచిస్తాయి. భారతదేశం గణిత శాస్త్రంలో నాల్గవ పదహారవ శతాబ్దాల మధ్య, తరచుగా భారతదేశ శాస్త్రీయ స్వర్ణ కాలాలుగా వర్ణించబడిన, బౌద్ధాయన, ఆర్యభట్ట, బ్రహ్మగుప్త, వరాహమిహిర భాస్కరాచార్య వంటి పండితులు అంకగణితం, బీజగణితం, త్రికోణమితి ఖగోళ శాస్త్రానికి శాశ్వత సహకారాన్ని అందించారు. వారి జ్ఞానం, ప్రపంచంలో మరెక్కడా ఇలాంటి ఆలోచనలు కనిపించడానికి చాలా కాలం ముందు, సంఖ్యలు, సమీకరణాలు అనంతం ఇన్ఫినిటీ యొక్క అధునాతన అవగాహనను ప్రదర్శించింది. కాబట్టి జాతీయ గణిత దినోత్సవం కేవలం ఒక వ్యక్తిని గౌరవించడం గురించి మాత్రమే కాదు, తర్కం, సంగ్రహణ సంఖ్యా తార్కికతను దాని ప్రధాన భాగంలో ఉంచిన నాగరిక వారసత్వంతో తిరిగి కనెక్ట్ అవ్వడం గురించి కూడా. శ్రీనివాస రామానుజన్ అసామాన్యమైన మేధావి. ఈ సుదీర్ఘ చరిత్రలో. శ్రీనివాస రామానుజన్ ఒక ప్రత్యేకమైన అత్యున్నతమైన స్థానాన్ని ఆక్రమించాడు. డిసెంబర్ 22, 1887న తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించిన రామానుజన్, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పరిస్థితుల నుండి ఉద్భవించి ఆధునిక గణిత శాస్త్రంలోని పెద్ద రంగాలను పునర్నిర్వచించాడు. ఎక్కువగా స్వీయ-బోధన పొందిన ఆయన సంఖ్యల పట్ల అసాధారణమైన అంతర్ దృష్టిని ప్రదర్శించారు, తరచుగా సాంప్రదాయ శిక్షణ కంటే అంతర్దృష్టి ద్వారా మార్గనిర్దేశం చేయబడిన అధికారిక రుజువులు లేకుండా ఫలితాలను చేరుకున్నారు. రామానుజన్ రచనలు గణిత విశ్లేషణ, సంఖ్య సిద్ధాంతం, అనంత శ్రేణులు మరియు నిరంతర భిన్నాలను విస్తరించాయి. స్వల్ప జీవితకాలంలో, అతను స్వతంత్రంగా దాదాపు 3,900 ఫలితాలను నమోదు చేశాడు, వాటిలో చాలా వరకు పూర్తిగా కొత్తవి వాటి కాలానికి చాలా ముందున్నవి. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో బ్రిటిష్ గణిత శాస్త్రజ్ఞుడు జి హెచ్ హార్డీతో అతని సహకారం అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టింది, కానీ అది అతని వాస్తవికత యొక్క లోతును కూడా వెల్లడించింది. హార్డీ, రామానుజన్ లాంటి సహజ మేధావిని గణిత చరిత్రలో గొప్పవారిలో ఒకరిగా పేర్కొన్నాడు. ఆయన అతి చిన్న వయసులోనే, అంటే 1920లో 32 సంవత్సరాల వయసులో మరణించాడుబీ రామానుజన్ ఆలోచనలు 21వ శతాబ్దం వరకు గణితం సైద్ధాంతిక భౌతిక శాస్త్రాన్ని ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. విభజన విధులు, మాడ్యులర్ రూపాలు మరియు అనంత శ్రేణిపై ఆయన చేసిన కృషి క్రిప్టోగ్రఫీ, స్ట్రింగ్ సిద్ధాంతం కంప్యూటర్ సైన్స్ వంటి విభిన్న రంగాలలో అనువర్తనాలను కనుగొంది. నేటి కాలంలో గణితం యొక్క ప్రాముఖ్యత **నేటి డేటా-ఆధారిత ప్రపంచంలో గణితం లేనిదే ఏ రంగం లేదు:** కృత్రిమ మేధ ఏ ఐ మెషిన్ లెర్నింగ్ వీటి అల్గారిథమ్స్ అన్నీ గణిత సూత్రాలపైనే ఆధారపడి ఉంటాయి. క్రిప్టోగ్రఫీ. ఆన్‌లైన్ బ్యాంకింగ్ డేటా భద్రత కోసం రామానుజన్ సంఖ్యా సిద్ధాంతాలను ఉపయోగిస్తారు. ఖగోళ శాస్త్రం అంతరిక్ష పరిశోధనల్లో క్లిష్టమైన గణిత సమీకరణాలు కీలకం. గణితాన్ని మార్చిన మైలురాయి రచనలు రామానుజన్ అత్యంత ప్రసిద్ధ రచనలలో పై కోసం ఆయన చేసిన అనంత శ్రేణి, ఇది లక్షలాది దశాంశ స్థానాలకు స్థిరాంకాన్ని లెక్కించడానికి నేడు ఉపయోగించే కొన్ని వేగవంతమైన అల్గోరిథంలకు ఆధారం. ఒకప్పుడు మర్మమైన మరియు అసంపూర్ణంగా పరిగణించబడిన మాక్ తీటా ఫంక్షన్లపై ఆయన అంతర్దృష్టులు ఇన్సైట్స్ తరువాత ఆధునిక సంఖ్య సిద్ధాంతం మాడ్యులర్ రూపాలకు కేంద్రంగా మారాయి.

**శ్రీనివాస రామానుజన్: కొన్ని ఆసక్తికర గణిత అంశాలు..**రామానుజన్ మేధస్సు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాలేదు, ఆయన సంఖ్యలతో ఆడుకునేవారు. అందులో కొన్ని ముఖ్యమైనవి: ఒకటి 1729 సంఖ్యకు సంబంధించినది, దీనిని ఇప్పుడు "రామానుజన్ సంఖ్య" అని పిలుస్తారు, దీనిని అతను రెండు విభిన్న మార్గాల్లో రెండు ఘనాల మొత్తంగా వ్యక్తీకరించగల అతి చిన్న సంఖ్యగా గుర్తించాడు. రామానుజన్ మ్యాజిక్ స్క్వేర్ మేజిక్ స్క్వేర్ ఆయన తన పుట్టినరోజు 22-12-1887 అంకెలను ఉపయోగించి ఒక అద్భుతమైన మ్యాజిక్ స్క్వేర్‌ను రూపొందించారు. ఇందులో అడ్డ వరుసలు, నిలువు వరుసలు లేదా కర్ణాలను డైగొనల్స్ కలిపినా మొత్తం 139 వస్తుంది. హార్డీతో కలిసి, రామానుజన్ సర్కిల్ పద్ధతిని కూడా అభివృద్ధి చేశాడు, ఇది సంఖ్యలను ఎలా విభజించవచ్చో అర్థం చేసుకోవడానికి ఒక శక్తివంతమైన విశ్లేషణాత్మక సాంకేతికత. వీటికి మించి, తీటా ఫంక్షన్లు, విభిన్న శ్రేణులు మరియు క్రియాత్మక సమీకరణాలపై ఆయన చేసిన కృషి సమకాలీన పరిశోధనలకు స్ఫూర్తినిస్తూనే ఉంది, గణిత శాస్త్రజ్ఞుడిగా ఆయన హోదాను బలోపేతం చేస్తుంది, అతని ఆలోచనలు అతని కాలాన్ని అధిగమించి ఉంటాయి. **ఆచరణలో జాతీయ గణిత దినోత్సవం:**నేడు, డిసెంబర్ 22, భారతదేశం అంతటా జాతీయ గణిత దినోత్సవాన్ని ఒక ఉత్సవ కార్యక్రమంగా కాకుండా విద్యా మరియు శాస్త్రీయ వేడుకగా జరుపుకుంటారు. విద్యా సంస్థలు గణిత ఒలింపియాడ్‌లు, క్విజ్‌లు, చర్చలు, సెమినార్లు మరియు బహిరంగ ఉపన్యాసాలను నిర్వహిస్తాయి, ఈ విషయాన్ని అన్ని నేపథ్యాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అధునాతన పరిశోధనపై మాత్రమే కాకుండా, పాఠశాల స్థాయిలో ఉత్సుకత, తార్కిక ఆలోచన మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంపై కూడా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. లయన్స్ జిల్లా గవర్నర్ (2000-2001), మేనేజింగ్ ట్రస్టీ, లయన్స్ కాన్సర్,జనరల్ హాస్పిటల్,ఆంధ్ర విశ్వవిద్యాలయం, మాజీ రిజిస్ట్రార్, ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, తెలిపారు.

## మహిళలకు చీరల పంపిణీ చేస్తున్న పోల్ రెడ్డి



**సాగర్ నగర్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం భీమిలి నియోజక వర్గం జీవీఎంసీ 8వ వార్డు పరిధి లో గల సాగర్ నగర్ బీచ్ రోడ్డు హోచ్ వద్ద ఉన్న వైస్సార్ విగ్రహం దగ్గర ఈ రోజు ఉదయం వైస్సార్సీపీ వార్డు అధ్యక్షులు గుడ్ల పోలిరెడ్డి ఆధర్యం లో వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వర్యులు గౌరవ శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారుజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేకే కట్ చేసి జగనన్నకు బర్త్డే విషెస్ తెలియ జేశారు. ఈ కార్య క్రమము లో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు అల్లాడ ఉమామహేశ్వర్ రావు ,సారిపల్లి అప్పలస్వామి ,పిల్లల రాజు ,గుంట బాల కృష్ణ ,సత్యం ,నాగభూషణ్ , నాయుడు , మురళి ,శ్రీనివాస్ ,రమణ మూర్తి ,రాజేష్ ,చిన్న ,పోలినాయుడు ,రామునాయుడు ,అప్పలరాజు ,వాసు ,గోవింద్ ,పవన్ ,శ్రీనివాస్ రెడ్డి ,నూకరాజు ,నరసిములు, శ్రీనివాస్ రెడ్డి ,శివ , రాంబాబు , రాజు ,బాలు ,అప్పల రాము ,ఉమా ,రాంబాబు ,వెంకట్ ,లక్ష్మి ,మరియు వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న డొక్కా సీతమ్మ సేవాదళ్



**పద్మనాభం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రేవిడి పంచాయతీ పరిధిలో రౌతుల పాలెం గ్రామానికి చెందిన కొంతమంది యువకులు డొక్కా సీతమ్మ పేరిట డొక్కా సీతమ్మ సేవాదళ్ అనే సంఘాన్ని ఏర్పాటు చేసి, ఈ డొక్కా సీతమ్మ సేవాదళ్ సంఘం ద్వారా ఎంతో మందికి చాలా విధాలుగా సహాయ సహకారాలను అందిస్తున్నారు. కాశీపట్నం నుండి వైకుంటపురం కు వెళ్లే మార్గంలో ఏజెన్సీ ప్రాంతంలో నివసించే సుమారు 70 మంది గిరిజనులకు దుప్పట్లు, గిరిజన పిల్లలకు చెప్పులు, బిస్కెట్ ప్యాకెట్లను ఇవ్వడం జరిగినది. డొక్కా సీతమ్మ సేవాదళ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ మేము ఏర్పాటు చేసిన ఈ సంఘం ద్వారా ఎంతోమంది ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ గారిని స్ఫూర్తిగా తీసుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న నిరుపేద ప్రజలకు మా వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

## రామకృష్ణాపురం ఎన్నికలలో బాబురావు గెలుపు



**ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వార్డు రామకృష్ణాపురం గ్రామ సంఘం అధ్యక్షులు కాలపరిమితి ముగియడంతో గ్రామ ప్రజల సారథ్యంలో గ్రామ సంఘ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. మూడేళ్లకు ఒకసారి నిర్వహించిన ఎన్నికలలో డోలా భవీరుడు , ఈసరి ఆదినారాయణ, వంకర బాబురావు ముగ్గురు పోటీ చేశారు. గ్రామ ఓట్లు 541 కాగా పోలింగ్ అయిన ఓట్లు 521 గా తెలిపారు. ఉదయం నుంచి ఘనంగా జరిగిన ఎన్నికల్లో వంకర బాబురావు 289 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. గత మూడేళ్లగా వంకర బాబురావు గ్రామ అధ్యక్షుడు పదవిలో అందరి మన్ననలు పొందడంతో గ్రామ ప్రజలు మళ్లీ అధ్యక్ష పదవికి పట్టం కట్టారు. గ్రామ ప్రజలందరూ సాహకరించడంతో ప్రశాంతంగా ముగిసినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. 13వ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, వైసిపి నాయకులు గోవింద్, స్థానిక నాయకులు మంగరాజు, గ్రామ సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ముగిసిన ఆల్-ఇండియా డి ఆర్ ఏం కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

**- దిశ్రీధర్ స్పోర్టింగ్ క్లబ్- విజేతలు**

**- దిఈస్ట్ కోస్ట్ రైల్వే-రన్నర్స్**







**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం వాల్తెయిర్ రైల్వే ఫుట్‌బాల్ స్టేడియంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్తెయిర్ డివిజన్ నిర్వహించిన డి ఆర్ ఏం కప్ ఆల్-ఇండియా ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ డిసెంబర్ 14 నుండి 21 వరకు జరిగిన ఫుట్ బాల్ పోటీలు ఘనంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి డివిజనల్ రైల్వే మేనేజర్ ఈస్ట్ కోస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లలిత్ బోహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్లో, ఈస్ట్ కోస్ట్ రైల్వే జట్టు శ్రీధర్ స్పోర్టింగ్ క్లబ్ కి జరిన మ్యాచ్ లో 1-2 తేడాతో శ్రీధర్ స్పోర్టింగ్ క్లబ్ ఛాంపియన్‌గా నిలిచింది. రన్నరప్ గా ఈస్ట్ కోస్ట్ రైల్వే జట్టు నిలిచింది. ఈ సందర్భంగా. డి ఆర్ ఏం లలిత్ బోహ్రా విజేతలను ప్రశంసించారు రన్నరప్‌లకు ట్రోఫీలను, ఉత్తమ ప్రదర్శనకారులకు పతకాలు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఆర్ ఏం. ఆపరేషన్స్ కె. రామారావు, స్పోర్ట్స్ ఆఫీసర్ సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ ఎం. హరనాథ్. జనరల్ సెక్రటరీ ఎన్. ఉష ఇతర ప్రముఖులు సభ్యులు హాజరయ్యారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మేయర్



**విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా నగరంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన 8 వ జోన్ పెందుర్తి రాజచెరువు అంగనవాడి కేంద్రం, పాత పెందుర్తి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలని, పోలియో ఆదివారం సందర్భంగా 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. నేడు పోలియో చుక్కలు వేసేందుకు వీలుకాని చిన్నారులకు డిసెంబర్ 22, 23 వ తేదీల్లో ఏ.ఎన్.ఎంలు ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. అలాగే పోలియో చుక్కలు వేయించుకునేందుకు వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులతో ఆప్యాయతగా పలకరించి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని మేయర్ తెలిపారు. నేడు నగరంలో ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద పాఠశాలల్లో, బస్టాండ్లో , రైల్వే స్టేషన్, రైతు బజార్లు లో పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్లు రాజేంద్రప్రసాద్, పీలా జితేంద్ర, డాక్టర్లు, శానిటరీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# 11వ క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పోకు విశేష స్పందన







**విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో నిర్వహించిన 11వ క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పోకు డెవలపర్లు, గృహ కొనుగోలుదారుల నుంచి ఉత్సాహభరిత స్పందన లభించింది. బీచ్‌రోడ్డు గాదిరాజు ప్యాలెస్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు జరిగిన ఈ ఎక్స్‌పోను 14 వేల మందికిపైగా సందర్శించారు. కుటుంబాలు, తొలిసారి ఇల్లు కొనుగోలు చేసే వారు, పెట్టుబడిదారులు, ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాంతానికి చెందిన ప్రముఖ డెవలపర్లు 850కుపైగా నివాస, వాణిజ్య ప్రాజెక్టులను ప్రదర్శించారు. గృహ రుణాలు, ఇతర సేవల కోసం బ్యాంకులు, అనుబంధ సంస్థలు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాయి. వేలెడిక్టరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జివిఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, ఇంటిని సొంతం చేసుకోవడం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ముఖ్యమైన భావోద్వేగ ఘట్టమని తెలిపారు. ఇటీవలి కాలంలో విశాఖ రియల్ ఎస్టేట్ రంగం వేగంగా విస్తరిస్తోందని చెప్పారు. భవన నిబంధనలు-2017లో చేసిన సవరణలు సురక్షితమైన, స్థిరమైన, పెట్టుబడిదారులకు అనుకూలమైన పట్టణాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నవని వివరించారు. వేగవంతమైన ప్లాన్ అనుమతులు, శక్తి సామర్థ్య నిర్మాణాలు, గ్రీన్ బిల్డింగ్ ప్రోత్సాహకాలు, డిజిటల్ సింగిల్ విండో వ్యవస్థతో పెట్టుబడిదారుల విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. సందర్శకులు ప్రాజెక్టులను జాగ్రత్తగా పరిశీలిస్తూ, ధరలు, చట్టబద్ధ అనుమతులు, నిర్మాణ గడువులపై వివరాలు తెలుసుకున్నారని డెవలపర్లు తెలిపారు. సరసమైన గృహాలు, గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, రెడీ టు మూవ్ ఇన్ ఇళ్లు ఎక్కువ ఆదరణ పొందిన విభాగాలుగా నిలిచాయి. క్రెడాయ్ విశాఖపట్నం అధ్యక్షుడు ఇ. అశోక్ కుమార్ మాట్లాడుతూ, భారీ సందర్శకుల హాజరు, నాణ్యమైన విచారణలు, తక్షణ బుకింగ్‌లు, అనంతర సైట్ విజిట్లతో ఎక్స్‌పో అంచనాలను మించిన విజయాన్ని సాధించిందన్నారు. కేతన్ గార్గ్ తీసుకువచ్చిన సంస్కరణలు, ముఖ్యంగా వేగవంతమైన ప్లాన్ అనుమతులు, రంగానికి కొత్త ఊపునిచ్చాయని క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ వి ధర్మేందర్ చెప్పారు. పెరుగుతున్న పెట్టుబడులు నగర రియల్ ఎస్టేట్ రంగాన్ని కొత్త దశకు తీసుకెళ్తాయని అభిప్రాయపడ్డారు. మెరుగైన లేఅవుట్ ప్రణాళిక, సమర్థవంతమైన జనసమూహ నిర్వహణ వల్ల సందర్శకుల కదలిక సజావుగా సాగిందని, కొనుగోలుదారులు-డెవలపర్ల మధ్య ఫలప్రదమైన చర్చలు జరిగాయని చాప్టర్ సెక్రటరీ వి. శ్రీను తెలిపారు.ముగింపు కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన ప్రతిభావంతులైన బి. ఆర్క్ విద్యార్థులకు బి.ఆర్. రాజు మెమోరియల్ అవార్డ్స్-2025ను ప్రదానం చేశారు. హోర్డింగ్ స్పాన్సర్లను సత్కరించగా, బిల్డర్, బిల్డింగ్ మెటీరియల్ సప్లయర్ విభాగాల్లో విజేతలకు అవార్డులు అందజేశారు. వాక్-ఇన్ సందర్శకుల్లో ఒకరు హంసా హోండా స్పాన్సర్ చేసిన హోండా యాక్టివా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని బంపర్ డ్రా బహుమతిగా గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఎక్స్‌పో కన్వీనర్ సిహెచ్. గోవింద రాజు, క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బయన శ్రీనివాస రావు కూడా మాట్లాడారు.